

నవతెలంగాణ
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
1
ఆదివారం 19 ఫిబ్రవరి 2023







రైతులకు పంటనష్ట పరిహారమేది ?

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు.మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్‌నెలలో ప్రారంభమైనవర్షాలు నవంబర్ నెలాఖరు వరకు అకాల వర్షాలు కురిసి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు ఎంతో నష్టపోయారన్నారు.రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్ స్పందించి వెంటనే ప్రతి ఎకరాకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు అనిల్‌రావు, సునీల్‌రావు, గంగాధర్‌రావు, సురేందర్ రావు, బిక్షపతి, రాంచందర్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతాల శివయ్యను దర్శించుకున్న ఎర్రబెల్లి, అరూరి



పర్వతగిరి : మహా శివరాత్రి పర్వదినాన మండల కేంద్రంలోని పర్వతాల గుట్ట శివయ్యను శనివారం రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, మాజీ ఎంపీపీ రంగు రజిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, నాయకులు సోమేశ్వరరావు,జితేందర్‌రెడ్డి,ఏకాంతం,దుర్గారావు, భక్తులు పాల్గొన్నారు.

శాయంపేట పీఏసీఎస్ పయనమెటో...?



- చైర్మన్ లేక రైతులకు అందని రుణాలు
- సిబ్బందికి చెల్లించని వేతనాలు
- రూ.45 లక్షల రుణాలు వెనక్కి
- రుణాలు రెన్యువల్ కాక అందని రుణమాఫీ
- ఎమ్మెల్యే స్పందిస్తేనే రైతులకు లాభం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట పీఏసీఎస్ చైర్మన్ అందుబాటులో లేకయాసంగిసీజన్‌లో రైతులకు మంజూరైన రూ.45 లక్షల రుణాలు వెనక్కి వెళ్లిపోయాయి. పిఏసిఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల, సిబ్బంది వేతనాలు చెల్లించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంటరుణాలురెన్యువల్ కాకపోవడంతో రైతులకు రుణమాఫీ కూడా అందేఅవకాశాలులేవు. చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసి మూడేళ్ల గడువు సమీపిస్తున్నాఅవిశ్వాసం వైపు ఊసే లేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పట్టించుకోని రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పీఏసీఎస్‌లో నూతన సమీకరణలు చేయాలని రైతులకు వేడుకుంటున్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్‌గా కుసుమ శరత్, వైస్‌చైర్మన్‌గా దూదిపాల తిరుపతిరెడ్డితోపాటు 11 మంది డైరెక్టర్లు ఉన్నారు. పత్తివ్యాపారి భూతాల సురేష్ ఆత్మహత్య చేసుకున్న ఘటనలో చైర్మన్ శరత్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు కాగా జనవరి 4న పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటినుండి అతనికి బెయిల్ మంజూరి కాలేదు. దీంతో పీఏసీఎస్ కార్యాలయం చుక్కాని లేని నావల కొనసాగుతోంది. యాసంగి సీజన్‌లో రైతులకు రూ.45 లక్షల రుణాలు మంజూరు అయ్యాయి. రుణాలు చెల్లించడం కోసం చైర్మన్ శరత్, పిఎసిఎస్ సిఈఓ రాజమోహన్ సంతకాలు తప్పనిసరి. చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో యాసంగికి మంజూరైన రూ.45 లక్షల రుణాలు వెనక్కి వెళ్ళిపోయాయి. రైతులు కూడా రుణాలను రెన్యువల్ చేసుకుంటేనే వారికి రుణమాఫీ వర్తిస్తుంది. చైర్మన్ లేకపోవడంతో ఖాతాలో డబ్బులు ఉన్నప్పటికీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి, ఉద్యోగులకు జీతాలు అందడం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అవిశ్వాసంపై ఊసేలేదు ...

పిఏసిఎస్ పాలకవర్గంలో అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే పదవీ చేపట్టిన నుండి మూడేళ్ల తర్వాత అవిశ్వాసానికి అనుమతి ఉంటుంది. పీఏసీఎస్ చైర్మన్‌గా కుసుమశరత్ పదవి చేపట్టి మూడేళ్ల గడువు సమీపిస్తున్నప్పటికీ, వ్యాపారి ఆత్మహత్య కేసులో అరెస్టై 46రోజులు గడుస్తున్నా అవిశ్వాసానికి డైరెక్టర్లు ఇప్పటివరకు తెరలేపకపోవడంపై ప్రజల్లోచర్చ కొనసాగుతుంది. పీఏసీఎస్ చైర్మన్ శరత్‌పై అవిశ్వాస తీర్మానానికి ఎమ్మెల్యే గండ్రసుముఖంగా లేరని విశ్వసనీయ సమాచారం.

స్పీకర్ వర్గీయులు తెర పైకి వచ్చేనా ...

పీఏసీఎస్ పాలకవర్గంలో కొప్పుల డైరెక్టర్లుగా గెలిచిన బగ్గి రమేష్, చాడమహేందర్‌రెడ్డి స్పీకర్ వర్గీయులు కాగా, చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు, 9 మంది డైరెక్టర్లు ఎమ్మెల్యే వర్గానికి చెందినవారు. ఫిబ్రవరి 24తో పాలకవర్గానికి మూడేళ్ల పూర్తి అవుతుండడంతో స్పీకర్ వర్గానికి చెందిన డైరెక్టర్లు, చైర్మన్‌పై అవిశ్వాసానికి తెర లేపే ప్రయత్నం చాప కింద నీరులా కొనసాగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. చైర్మన్ శరత్‌గత 46 రోజులుగా అందుబాటులో లేకపోవడంతో పాలన వ్యవస్థ స్తంభించిందని, రైతులకు రుణాలు చెల్లింపు లేక సిబ్బందికి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, డైరెక్టర్లు ముక్కుమ్మడిగా తీర్మానం చేసి డీసీఓకు నివేదిక సమర్పిస్తేకొత్త చైర్మన్ నియామకం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర రైతుల శ్రేయస్సు దృష్ట్యా పీఏసీఎస్ పాలన వ్యవస్థను గాడిలో పెట్టి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

శివరాత్రి వేడుకలను ప్రారంభించిన గవర్నర్ తమిళి సై





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్‌లో నిర్వహించిన మహాశివరాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనంలో పాల్గొనేందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శనివారం రాత్రి చేరుకున్నారు. ఆమెకు నిట్ క్యాంపస్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ రంగనాథ్ స్వాగతం పలికారు. అనంతరం ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా శివరాత్రి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హయగ్రీవ చారి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళ్ సై మాట్లాడుతూ నేను జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లిన నాకు ఫ్లైట్ మిస్సైంది. కానీ నేను వరంగ ల్‌కు వస్తానోరాలేనో అనుకున్నాను. కానీ ఆ శివుడు నన్ను ఓరుగల్లుకు రప్పించాడు. ఓరుగల్లు పెట్టిన పేరు వరంగల్లు ఎంతో ప్రఖ్యాతి చెందినదిగా చెప్పవచ్చు. రామప్ప యునెస్కో, వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, మేడారం సమ్మక్క సారక్క, కాళోజీ నారాయణరావు వంటి మహానుభావులు పుట్టిన నేలగా ఈ సందర్భంగా కొనియాడారు.

ఆరెకుల సంక్షేమ సంఘ రాష్ట్ర కమిటీ రద్దు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ని రద్దు చేస్తున్నట్లు ఆ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రావు మాట్లాడుతూ కాలంచెల్లిన కమిటీ సమన్వయ లోపం, ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలతో సంఘం ప్రతిష్టను దిగజార్చే విధంగా కొందరు వ్యవహరిస్తూ రాష్ట్రసంఘాన్ని ఒకరిజేబు సంస్థగా మార్చినందున వెంటనే రాష్ట్రకమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు కొనసాగుతున్న రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీతోపాటు మొత్తం కమిటీని రద్దు చేస్తున్నామన్నారు. నూతనకమిటీని హైదరాబాద్ ఉప్పల్ మేడిపల్లిలోని ఎస్వీఎం గ్రాండ్ హోటల్‌లో ఈనెల 24న స్టీరింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించే సమా వేశంలో ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోని ఆరెకుల బంధువులు అందరూ పాల్గొని నూతనకమిటీ ఎన్నికల్లో భాగస్వాములు కావాలనిఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో సోమిరెడ్డి శ్రీనివాస్, జెండా అంబయ్య, గైకాడి మోహన్‌రావు, ఆముద్పు రం శ్రీధర్, సిరుల రవీందర్, జెండా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు







నవతెలంగాణ-హనుమకొండ

శనివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని హన్మకొండ జిల్లా వ్యాప్తంగా భక్తులు శివనామస్మరణతో శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా వేయిస్తంభాలగుడి, పద్మాక్షి గుట్ట, మడికొండ మెట్టు గుట్ట రామలింగేశ్వర స్వామి, వేలేరు మండలంలోని గట్టు మల్లన్న దేవాలయాల్లో భక్తులు పోటెత్తారు. ప్రధానంగా వేయి స్తంభాల దేవాలయానికి వీఐపీల తాకిడితో సామాన్య భక్తులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దంపతులతో వేయిస్తంభాల గుడిలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రుద్రేశ్వరస్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఈవో శేషగిరి తదితరులు పూర్ణకుంభం తోస్వాగతం పలికారు. అనంతరం దాస్యం మాట్లాడుతూ శివుడి ఆశీస్సులు ప్రజలందరీపై ఎల్లప్పుడూ ఉండాలని కళ్యాణార్థం మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలుపుతూ, శివుని ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసీఆర్‌రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అదేవిధంగా కెసిఆర్ గారి పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరేజిల్లాలని మహా శివుడిని ప్రార్థించామని తెలిపారు. తదనంతరం ఆలయ అర్చకులు వేద వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. వీఐపీల సేవలో పోలీసులు, అధికారులు సామాన్య భక్తులను పట్టించుకోలేదు.మహాశివరాత్రి సందర్భంగా వేయి స్తంభాల దేవాలయంలో వీఐపీలో తాకిడి ఎక్కువైంది.

తోపులాటతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు...

చిన్నారులకు... వృద్ధులకు శ్వాసఆడక తీవ్ర ఇక్కట్లు... ఇబ్బంది పడిన భక్తులు మరోసారి వేయిస్తంభాల గుడికి రావద్దు అంటూ అధికారులను తిట్టుకుంటూ వెళ్లిపోయిన భక్తులు వీఐపీలు వివిఐపీల పేరుతో పోలీసులు తీసుకొచ్చే భక్తుల సంఖ్య అధికమై తీవ్రంగా కిక్కిరిసిపోయి తోపులాట సంభవిస్తుంది ఒక్కొక్క భక్తుడికి సుమారుగా నాలుగు నుండి ఐదు గంటల పాటు లైన్లో నిలబడి వేచి ఉండి విసిగి వేసారేపరిస్థితి ఏర్పడింది. రూ.200లు టికెట్లో ఉన్న వారికీ చాలా ఆలస్యంగా దర్శనం అవుతుండడంతో రూ.100 రూపాయల టికెట్ కదిలే అంత స్పీడు కన్నా ఐదు రెట్ల ఆలస్యంగా ఈ లైన్ కదులుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.

భక్తులు బయటకొచ్చే దారిలో వివిఐపి తాకిడితో ఏ క్యూ లైన్లు కదలని పరిస్థితి నెలకొంది.ఎక్కువగా వీఐపీలపేరుమీద పోలీసులు ముఖ్యంగా చాలామందిని తీసుకొని పోవడం వల్ల గుడి మొత్తం కూడా కిక్కిరిసిపోయి భక్తులు తోపులాటకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది.

శాయంపేట : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ద్వాదశ జ్యోతిర్లింగ, జలాభిషేక శివలింగ దివ్యదర్శన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎస్ఐ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరకాల శాఖ నిర్వాకురాలు బికే స్నేహ మహాశివరాత్రి ఆధ్యాత్మిక రహస్యాన్ని వివరించారు. సృష్టిరహస్యం, ఆత్మపరమాత్మ, మానసిక ప్రశాంతత, మానవతా విలువలు, సమాజంలో నైతికత, విలువల పూర్తిజీవితంపై బోధించారు. ఈ కార్యక్రమాల్లో ములుగుశాఖ నిర్వాహకురాలు బికేవసంత, సంస్థ సభ్యులు వెంకటనారాయణ, సాంబమూర్తి, రవీందర్, రమేష్, సంపత్, భద్రయ్య, సుగుణ పాల్గొన్నారు.

నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పరకాల సబ్ రిజిస్టర్ సునీత అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమె పంచామత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, శేషవస్త్రాలతో ఆమెను సత్కరించారు. మండల కేంద్రంలోని శివమార్కండేయ వెంకటేశ్వర ఆలయాల సముదాయాలలో, శ్రీమత్స్యగిరిస్వామి ఆలయంలో గ్రామాల్లోని శైవమందిరాలలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

రాత్రి శివపార్వ తుల కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, భక్తులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రం లోని పర్వతాల శివాలయం లో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తొలిసారిగా అభిషేకాలు, అర్చనలు అంగ రంగ వైభవంగా జరిగాయి.ఈ పూజలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యేఅరూరి రమేష్ పాల్గొన్నారు. అనంతరం అభిషేకం చేసిన రుద్రాక్షలు వితరణ జరిగింది. తదుపరి శివ పార్వతుల కళ్యాణం భక్తులకు కనువిందు కలిగించేలా ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో సాంస్కృతిక కార్యక్రమాలు(బంజారా నత్యం, చిందు యక్షగానం, భక్తి కోలాటం, బట్టురాజుల కథ (లింగోద్భవ కాలంలో) రుద్రాభిషేకం తదితర వేడుకలను శివ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

గీసుగొండ(ఆత్మకూర్) : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోని కోటిలింగాల ఆలయంలో స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకొని అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో,దేశంలో సిఎం కేసీఆర్ సేవలు కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రధాని కావాలని ప్రజలు ఆకాంక్షతో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే వెంట రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు,కార్పొరేటర్ సుంకరి మనీషా శివ,వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య,భారాస నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మట్టెవాడ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వరంగల్ తూర్పులోని శివాలయాలు శివనామ స్మరణతో మారు మోగిపోయాయి. హరహర మహాదేవ శంభోశంకర అంటూ భక్తిమయంతో ప్రజలు శివుడికి పూజలు నిర్వహించారు. ఉదయం 3గంటల నుండే ప్రారంభమైన పూజలు నిరంతరాయంగా కొనసాగాయి. ఒక్కొక్క దేవాలయంలో రెండు నుంచి మూడు గంటల సమయం దర్శనానికి పట్టింది.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భోగేశ్వర స్వామి ఆలయం, దుర్గేశ్వర స్వామి ఆలయం, వరంగల్ చౌరస్తాలోని రామలింగేశ్వర ఆలయం, పోస్ట్ ఆఫీస్ వద్ద నున్న కాశీ విశ్వేశ్వర దేవాలయం ఆకారపు వారి గుడి, కాశిబుగ్గలోని కాశీనాధ ఆలయలలో భక్తుల తాకిడి అధికంగా అయ్యింది.

భద్రకాళి ఆలయంలో భద్రేశ్వరునికి నిరంతర పూజలు..

ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి ఆలయంలో భద్రకాళితో పాటు కొలువై ఉన్న భద్రేశ్వరునికి మహాశివరాత్రి పర్వదిననా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భద్రకాళి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశారు. రాత్రిళ్ళు జాగారం చేసే భక్తుల కోసం ఆలయ ఆవరణలో సంస్కృతిక కార్యక్రమాలను కళాకారుల నత్యాలను, ఏర్పాటు చేశారు.

గీసుగొండ(ఆత్మకూర్) : గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో సాయినాధుని,కోట గండిమైసమ్మ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం మాజీ మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ మహాదేవుని చల్లని చూపులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరి బాధలను వారి మనసుల నుంచి ప్రతికూల భావనలను హరించి...సమస్త మానవాళికి ఆనందం,శాంతి,సౌభాగ్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు.

ఆత్మకూర్ : మహాశివరాత్రి పర్వదినాన శివ నామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగాయి.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.ఓం నమః శివాయ, హర హర మహాదేవ ...శంభోశంకర.. అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపో యారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు ప్రారంభించారు. భక్తుల జాగారాల దష్ట్యా ఆలయాలను సందరంగా అలంకరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శైవక్షేత్రాలన్నీ విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగావెలిగిపోతున్నాయి.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కటాక్షపూర్ గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, స్థానిక సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, వార్డు సభ్యులు ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్కతుర్తి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, మండలములోని అన్ని గ్రామాల్లో, శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూరారం గ్రామ శివారులో గల విశ్వేశ్వర ఆలయంలో శివ కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అలాగే మండల కేంద్రంలో చింతలపల్లి గ్రామంలో, దామెర గ్రామంలో, కేశవాపూర్ గ్రామంలో, గోపాల్పూర్, తదితర గ్రామాల్లో శివ కళ్యాణ ఘనంగా నిర్వహించి నగర సంకీర్తన చేశారు.

దామెర : దామెర శివరాత్రి హిందువులకు ముఖ్యమైన పర్వదినము .దామెర మండలంలోని ఓబులాపూర్, దామెర ,ఊరుగొండ ,పసరుగొండ లాదెళ్ల మొదలైన గ్రామాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకున్నారు. ఉదయం నుండి శివాలయాల వద్ద బారులు తీరి కనిపించారు. ఊరుగొండ శివ నాగేంద్ర స్వామి వద్ద భక్తుల కోలహాలను కనిపించినది ఒగ్లాపూర్ లో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శివాలయం వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు. దామర మండల కేంద్రంలో శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివాలయం వద్ద ఏర్పాట్లు చేశారు సాంస్కృతిక కార్యక్రమాలు జానపద గేయాలు మొదలైన కార్యక్రమాలు శివాలయాల వద్ద ఏర్పాటు చేశారు.

కాజీపేట : మహాశివరాత్రి పర్వదినని పురస్కరించుకొని కాజీపేట పరిధిలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు శివపార్వతుల కళ్యాణమంగారంగా వైభవంగా జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ....

మండల పరిధిలోని మడికొండ మెట్టుగుట్టపై దక్షిణ కాశి శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి క్షేత్రం నందు శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం రెండు గంటల నుండి ఆలయ అర్చకులు రాగిచేయడు అభిలాష శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. మెట్టు రామలింగేశ్వర స్వామిని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరురి రమేష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి గోపాలరావు, వరంగల్ ఆర్డీవో మహేందర్, జిల్లా మెడికల్ ఆఫీసర్, కాజీపేట తాసిల్దార్ కిరణ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ, కార్పొరేటర్లు మునిగల సరోజన కరుణాకర్, ఆవాల రాధిక రెడ్డి, సంకు నర్సింగరావు, ఇండ్ల నాగేశ్వరరావు, జక్కుల రవీందర్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు జరిగే మహాశివరాత్రి మెట్టుగుట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా అన్ని విధాల ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. విశిష్టత కలిగిన మెట్టు రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ అభివద్ధికి కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, చైర్మెన్ దువ్వ నవీన్, ధర్మకర్తలు నార్లగిరి కుమారస్వామి, చింతకుంట్ల భూపాల్ రెడ్డి, శ్రీమతి బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, సత్యనారాయణ శర్మ సిబ్బంది, పాల్గొన్నారు.

కడిపికొండలో ....

శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణమంగారంగా వైభవంగా జరిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరురి రమేష్ కుటుంబ సమేతంగా చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం జరిపారు.ఈ కార్యక్రమానికి 45వ డివిజన్ కార్పొరేటర్ ఇళ్ల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కష్ణ, నాయకులు కంకణాల సంపత్ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : చారిత్రాత్మకమైన రుద్రేశ్వరాలయంలో వేయిస్తంభాల దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ వేయి స్తంభాల ఆలయంలో రుద్రేశ్వరుని దర్శించుకుని తెలంగాణ ప్రజలంతా సంతోషాలతో ఆయు ఆరోగ్యాలు కలిగి ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను భక్తులు ఉపవాస దీక్షలతో ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది, శివరాత్రి వేడుకలు వేయి స్తంభాల దేవాలయంలో మహావైభవంగా జరుగుతుంటాయ్ ఈ రోజు మహాశివరాత్రి) పర్వదినం 23ఏళ్ల తరువాత శనిత్రయోదశి రోజున దుహాశివరాత్రి కల్సి రావడంతో దేవాలయం అంతా కిక్కిరిసిపో యింది. లక్షలాది మంది భక్తులు. శివనామస్మరణ చేస్తు రుదేవ్యగానికి జరిగే రుదో శాబ్దంలో పాల్గ దర్శనంగావించుకున్నారు. ఈ 4 గం.ల సుప్రభాతసేవ మంగళవాయిద్య సేవ అతిష్ఠ గూపలి ఆరాదన రుదేవ సామికి ముదోశిశేఖం సామూహిక రచనాకాలు ఆధ్యాత్మికమైన జరుగుతుంటాయి.

వేలేరు : మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామీ, మండలకేంద్రం వేలేరులోని రుద్రరామేశ్వరాలయం, కమ్మరిపేట్ లోని కోటిలింగాల గుడులలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివ-పార్వతుల కళ్యాణం ఆలయాల అర్చకులు ఘణంగా నిర్వహించారు. శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామీ ఆలయంలో జరిగిన శివ-పార్వతుల కళ్యాణానికి మల్లికుదుర్ల గ్రామ పాలకవర్గం తరపున సర్పంచ్ గోదల రాజిరెడ్డి దంపతులు స్వామీ వారికి కోలాటాల నత్యాలు, డప్పు చప్పుళ్ళు,డిజె సౌండ్లతో, అంగరంగ వైభవంగా తలంబ్రాలు, పట్టువస్త్రాలు, సమర్పించారు. మండలంలోని ఆలయాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. అంగరంగ వైభవోపేతంగా శివ-పార్వతుల కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో మల్లికుదుర్ల ఎంపీటీసీ వేంకటేశ్వర్లు, పేరబోయిన రవి యాదవ్, పాలక వర్గసభ్యులు, ఆలయకమిటీ, అర్చకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

నడికూడ : నడికూడ మండలంలోని చర్లపల్లి, రామకష్ణాపూర్, నర్సక్కపల్లి, నడికుడ మండల కేంద్రంతోపాటు చర్లపల్లి, వరికోల్ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని శివాలయాల్లో ఘనంగా ఉదయం నుండే అభిషేకాలతో నిర్వహించారు. కౌకొండ గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయంలో గ్రామస్తులు క్రాంతి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులందరూ ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేసి మహిళలంతా దీపాలు పెట్టి పూజలు నిర్వహించారు. సాయంత్రం జాగరణకు ఆలయాలలో భజన, సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.
















వైఎస్ షర్మిల తెలంగాణ ద్రోహి

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

వైఎస్ షర్మిల తెలంగాణ ద్రోహిఅని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై భూకబ్జా ఆరోపణలు చేయడం మూర్ఖత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షుడు గబ్బెటబాబు అన్నారు. వైఎస్ షర్మిల చేపట్టిన యాత్రలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని సన్నూరులో 100ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించగా శనివారం సన్నూరు గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్ లో షర్మిలపై ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా బాబు మాట్లాడుతూ షర్మిల చేపట్టిన యాత్ర అర్థరహితమైందని దుయ్యబట్టారు. మంత్రి ఎర్రబెల్లి చేసిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. మంత్రిపై నిరాధారమైన అనుచితవ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సన్నూరు సర్పంచ్ నాలమాస సారయ్య, గూబ యాకమ్మా ఎల్లయ్య, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.





ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

కాజీపేట : ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం కాజీపేట విష్ణుపురిలో వెలుగు చూసింది. కాజీపేట సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు జింక రజిని (28), భర్త వేణు13 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. గత కొద్ది రోజులుగా వీరు కాజీపేట విష్ణుపురిలో నివాసముంటూ జీవనంసాగిస్తున్నారు. రజిని గత కొన్నేళ్లుగా థైరాయిడ్ సమస్యతో బాధపడుతుంది. ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువ మందులకు కూడా తగినంత డబ్బులులేక ఆరోగ్య సమస్యలు మనసులో పెట్టుకొని జీవితంపై విరక్తిచెంది శనివారం ఇంట్లో కుటుంబ సభ్యులు లేని సమయం చూసి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. నలిగంటి మైసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫౌంటెన్‌ను తలపిస్తున్న దేవాదుల నీరు

నవతెలంగాణ-శాయంపేట



దేవాదుల రెండవ విడత పైపులైను కొన్నిచోట్ల వెల్డింగ్ లీకేజీలు ఏర్పడడంతో దేవాదుల అధికారులు ఎయిర్ వాల్వ్ ఓపెన్ చేశారు. దీంతో నీరు ఫౌంటెయిన్‌ను తలపిస్తుంది. మండలంలోని చలివాగు ప్రాజెక్టు నుండి పులుకుర్తికి వెళ్లే దేవాదుల రెండో విడత పైపులైను ద్వారా నీటి సరఫరా చేయడంతో పైపులైనుకు వెల్డింగ్ లీకేజీ జరగడంతో, గుర్తించిన అధికారులు మరమ్మత్తు పనులు చేయడానికి నీటి సరఫరా నిలిపివేసి, ఎయిర్ వాల్వ్ ద్వారా నీటిని వదిలేశారు. దీంతో పెద్దకోడెపాక గ్రామశివారు భవాన్ల కుంట ప్రాంతంలోని ఎయిర్ వాల్వుద్వారా నీరు ఎగజిమ్మి పోస్తుండడంతో గుర్తించిన యువకులు ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇదే విషయమై దేవాదుల అధికారులను వివరణ కోరగా పైపులైను మరమ్మత్తుల కోసం ఎయిర్ వాల్వ్ ద్వారా నీటిని విడుదల చేసి మరమ్మతు పనులు చేస్తున్నట్లు తెలిపారు.

స్థాయిని మించి మాట్లాడడం సరికాదు



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

రాయపర్తి మండలం ఎంపీపీ స్థాయిని మించి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. హాథ్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 80 ఎకరాల భూమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కబ్జా చేశారని వ్యాఖ్యలు చేయగా దానిని ఖండిస్తూ మహబూబ్ నగర్ చెరువు కట్టపై చెప్పుల దండతో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేయగా శనివారం కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పలక బలపం సవాలు విసిరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ రాయపర్తి సెంటర్ లో పలకపై ఎబిసిడిలు, ఓనమాలు రాయాలని సవాల్ విసిరారు.

తిరుమలాయపల్లి గ్రామంలో 370/3, 374/4, 374/5 సర్వే నెంబర్ల గల అసైన్డ్ భూమిని బినామీ పేర్లమీద బిఆర్ఎస్‌నాయకులు పట్టా చేశారని ఆరోపించారు. ఇండ్లువస్తే ఎస్సిలు, బిసిలు బాగుపడతారని దురుద్దేశంతో తిరుమలాయపల్లి గ్రామానికి 50 డబుల్ బెడ్‌రూమ్‌లు వస్తే కాంట్రాక్టు చేజిక్కించుకొని కట్టకుండా ఎంపీపీ వదిలేశాడన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఇల్లందుల భగవాన్, బిసిసెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు చిర్రా మల్లయ్య, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రాయపర్తి మాజీసర్పంచ్ ఐత ఉప్పలయ్య, సీనియర్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, కృష్ణారెడ్డి, మచ్చ నీలయ్య, డీజె శ్రీను, రవి, రాజు, రమేష్, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుక

నవతెలంగాణ-వరంగల్ డెస్క్



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పంచదార శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేశారు, తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని అండగా నిలిచా మాతమూర్తి ఉషమ్మ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బేట బాబు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, బీసీ సెల్‌అధ్యక్షుడు చెవ్వు కాశినాథం, సన్నూరు సర్పంచ్ నలమాస సారయ్య, నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, కొమ్ము రాజు, సంకినేని ఎల్లస్వామి, చందురామ్, ఎండీఅజర్, ఉబ్బని సింహాద్రి, ఉపేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివద్ధికి విడుదల చేస్తున్న నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి అన్నారు. మండల కేంద్రంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ నరహరిశెట్టి రామకష్ణ అధ్యక్షతన శనివారం కార్నర్ సమావేశం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా మొగిలి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నీళ్లు, నిధులు, నియామకాల పై ఊసే లేదని, హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నానని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బూత్ అధ్యక్షులు మేకల సుమన్, నాయకులు గంగుల రమణ రెడ్డి, ఉప్పురాజు, మురళి, రవి, రాకేష్ రెడ్డి, నవీన్, చంద్రమౌళి, రాజశేఖర్, శ్రీను, సుధాకర్, సురేందర్, స్రవంతి పాల్గొన్నారు.

భక్తులకు పండ్లు పులిహోర పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 47 డివిజన్ బాపూజీ నగర్ నందు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాజీపేట నివాసి కీర్తిశేషులు కొమురవెల్లి కాంతయ్యచారి, రవిచారి జ్ఞాపకార్థం కొమురవెల్లి కాంతయ్య కుమారుడు కొమురవెల్లి రమేష్ చారి కల్పనలు భక్తులకు ఉచిత పండ్లు, పులిహోర, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు హాజరై పండ్లు పులిహోర వాటర్ బాటిల్స్ భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కొమురవెల్లి. రమేష్ కల్పనలు, తండ్రి కాంతయ్య, అన్నయ్య రవిచారి జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ఉపవాసం ఉన్న భక్తులకు సేవలు అందించడం హర్షించదగిన విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు సాయివరుణ్, సాయి వర్షిని, కొమురవెల్లి ప్రమీల, రాజేందర్ కవిత,శశి కిరణ్ ఉదయ్, రామ్మూర్తి, శ్రీదేవి, వైష్ణవి, విగ్నేష్, శ్రీనివాస్ రేఖ,సాత్విక్,దీపిక, కుశాల్ వెంకటేశ్వర్లు హేమలత సంతోష్ సందీప్, శేఖర్, సురేష్, రాము, శ్రీను, అనుదీప్ రవితేజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి విరాళం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు విరాళం అందించారు. మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామం నందు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటునకు 10000 వేల రూపాయల విరాళం అందించారు. మార్చి 12వ తేదీన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలనీ ఎడపల్లి గ్రామస్తులు దళిత సంఘాల నాయకులు ఆహ్వానిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామాల అభివృద్ధే ప్రధానలక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం భూ పాలపల్లి మండలంలోని గొర్లవీడులో రూ.1.30 కో ట్లతో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణపనులకు, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డిల కలిసి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు అభివద్ధి చెందుతున్నాయని, అన్ని సదుపాయాలు, హంగులతో పల్లెలు కొత్తశోభను సంతరించు కుంటున్నాయని అన్నారు. గ్రామంలో గతంలో దాదాపు కోటి రూపాయ లతో అభివృద్ధి పనులు చేపట్టి, తిరిగి ఇప్పుడు రూ.1.30 కోట్లతో పనుల నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషకరమని చెప్పారు. గొర్లవీడు ప్రాంత రైతులకు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యార్థం నెరేడుపల్లి గ్రామం వద్ద మొరంచవాగు పైబ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలోని మున్నూరు కాపు సంఘం వారు భవనంకావాలని కోరగా తక్షణమే ఎమ్మెల్యే స్పందించి నిధులను ఇస్తానని హామీఇచ్చారు. దినదినం అభివృద్ధి చెందుతున్న గ్రామాలతో గొర్ల వేడుకు సముచిత స్థానం దక్కుతుందని గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసనిచ్చారు. ఈ నెల 23న భూపాలపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పర్యటన నేపథ్యంలో గ్రామం నుంచి ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం గొర్లవీడులోని శ్రీ గంగాధరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో గొర్లవీడు సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ మైనోద్దీన్, జెడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య, నాయకులు సాగర్ రెడ్డి, బొనగాని రమేష్, రవి, నర్సయ్య, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు





నవతెలంగాణ-గణపురం

మండలంలోని వివిధ ఆలయాలలో శనివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుద్దారం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయం. గణపేశ్వరాలయం, రెడ్డిగుడిల చెల్పూర్‌లోని సాంబశివ ఆలయంలో శివ-పార్వతుల కళ్యాణం మహోత్సవం ఘనంగా జరిగింది. గణపేశ్వరాలయంలో అట్లూరి పావని రాజ్యలక్ష్మి వెంకటనరసింహారావు, గండ్రపద్మ- సత్యనారాయణ రావు. తహసిల్దార్ సతీష్ కుమార్. దంపతులు ఎస్సై అభినవ్ దంపతులు సిఐ పులి వెంకట్‌గౌడ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు తెల్లవారుజాము నుండే భక్తుల శివనామస్మరణతో మారుమోగింది. ఆలయ ప్రాంగణములో శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుక ఆలయ ప్రధాన అర్చకులు జరిపించారు.

అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

గణపేశ్వరాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని జాగరణలో సాంస్కృతిక కార్యక్రమాలు భారీగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. వరంగల్ రూరల్ జెడ్పీ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పొలుసాని లక్ష్మీ నరసింహారావు. నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగ రంగ వైభవంగా ముక్తేశ్వర శివానంద దేవి కళ్యాణం

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాల యంలో శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగాముక్తేశ్వర సు భానానంద దేవిముక్తేశ్వర సుబానందాదేవి కళ్యాణంముక్తేశ్వర సుభానానంద దేవి కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో కళ్యాణం అత్యంత వైభవంగా జరిగాయి. కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యేమంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. అంతకుముందు దేవస్థానం కార్యాలయం నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, దేవస్థానం ఈవో ఎస్.మహేష్, ఎంపీటీసీ మమత, దేవస్థానం మాజీ చైర్మన్లు పాలకవర్గ సభ్యులు, మండలస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులుపుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో పోటెత్తిన భక్తజనం ....

శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర సతీష్ గాడు రాష్ట్రాల నుండిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో క్యూలైన్ల వద్దతొక్కిసలాట జరగడంతో మహారాష్ట్రకు చెందిన మహారాష్ట్రకు చెందిన ఒక భక్తురాలుసో దప్పి పడిపోవడంతో వెంటనే ఆమెను స్థానిక వైద్యశిబిరానికి తీసుకువచ్చారు. లోపటఆలయంలో విఐపిలు సామాన్యులు ఒకేసారి రావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఎవరికి వారు గర్భగుడిలోకి చొచ్చుకుపోయారు. ఇంతమంది భక్తజనాన్ని అధికారులు ఊహించకపోవడంతో ఇలా జరిగిందని పద్ధతిప్రకారం ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు అనేకఇబ్బంది పడ్డారు.

డీఎస్పీ రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు .....

మహాశివరాత్రి సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు,అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహదేవపూర్ సిఐ కిరణ్ మహదేవపూర్ కాళేశ్వరం ఎస్ఐలు రాజ్‌కుమార్, లక్ష్మణరావుతోపాటు జిల్లాలోని ఎస్ఐలు, సిఐలు, 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రుద్రాక్షలు పంపిణీ చేసిన సల్ల తిరుపతి రెడ్డి దంపతులు

పవిత్ర పుణయక్షేత్రమైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి సన్నిధిలో మహాదేవపూర్ పీఏసీఎస్ చల్ల తిరుపతి రెడ్డి, మహాదేవ పూర్ ఎంపీటీసీ-3 చల్ల రమాదేవి దంపతులు. మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వరం స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు రుద్రాక్షలు ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పుణ్య కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఇంఛార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు గారి చేతుల మీదుగా రుద్రాక్షల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్ , కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, ఎంపీపీ బన్సొడ రాణి బాయి రామారావు, మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, ఎంపీటీసీ రేవెళ్లి మమత నాగరాజ్, సర్పంచ్ లు శ్రీపతి బాపు, వెన్నపురెడి వసంత మోహన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, రైతు బంధు అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ మహిళ విభాగం నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కెదరి గీత బాయి, మండల అధ్యక్షురాలు ఒడేటీ స్వప్న, సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్, దేవాలయ డైరెక్టర్లు సిద్దాంతి బాను ప్రకాష్, కళికోట దేవేందర్, కుంభం పద్మ, అరెల్లి సత్యనారాయణ గౌడ్, నియోజక వర్గం యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు నాయకులు మెరుగు శేఖర్, రేవెల్లి రాజశేఖర్, కష్టారెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని నాచారం గ్రామపరిదిలోని మల్లన్న గుట్టపై శ్రీమల్లిఖార్జున స్వామీ ఆలయంలో, పెద్దతూండ్ల గ్రామంలో హనుమాన్ ఆలయంలో, కొయ్యూర్ గ్రామపరిదిలోని నైనా గుళ్ళలో అంగరంగవైభవంగా శివపార్వతుల కల్యాణ మతోత్సవాలు ఆలయ కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు.ఆలయ కమిటీ సభ్యులు, సందర్శకులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపుల సన్మానం

నవతెలంగాణ-కాటారం

ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మున్నూరుకాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ చర్చల్లో కాపు కుల సంఘం కొరకు హైదరాబాదులో స్థలం ఇచ్చి పక్క భవనం నిర్మించాలని,ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం, కాపు కులస్తుల సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో చర్చించడంతో ఆయనను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లిలో కాంగ్రెస్ నాయకులు కొట్టే ప్రభాకర్,కొట్టే జనార్ధన్‌ఇంట్లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ ప్రాంతంలో గల పేద కుటుంబాల పిల్లల కోసం ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు నిర్మించామని, కొందరు తన పేరును వాడుకోవడానికి అనునిత్యం దు ష్ప్రచారం చేస్తున్నారని,ఇది వాళ్లకు అలవాటుగా మారిందని శ్రీధర్ బాబు ఎద్దేవ చేశారు. మున్నూరు కులస్తులతోపాటు ఈ ప్రాంత ప్రజలు తనకు రాజకీయంగా ఎదగడానికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని,ఇకముందు తనకు సహాయ, సహకారాలు అందించినట్లయితే పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబా టులో ఉండి అభివృద్ధి చేస్తానని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మున్నూరుకాపు సంఘం మండల శాఖ అధ్యక్షులు తోట కోటేశ్వర్,మున్నూరు కాపు సంఘం నాయకులు కొట్టే ప్రభాకర్, కొట్టే జనార్ధన్, కొట్టే శ్రీశైలం,కొట్టే శ్రీహరి, చీమల రాజు ఆధ్వర్యంలో శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరిప్రభాకర్‌రెడ్డి,ఎంపీటీసీ, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరి రమేష్,కోటిచింతల రామ్మోహ్రావు,ఎంపీపీ కురుసం బుచ్చక్క, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు టి.దేవేందర్ రెడ్డి,ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు మహేష్ రవీందర్రావు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, తోట రాంచందర్, చీమల వెంకటస్వామి,బిసుల నరసయ్య, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అలరించిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

నవతెలంగాణ-మట్టెవాడ



నగరంలో బాడీ బిల్డర్ల పోటీలు అలరించాయి. ఎస్ ఎన్ ట్రస్ట్, స్కై జిమ్ సహకారంతో సత్యసాయి బాడీ బిల్డింగ్ తో పాటు మిస్టర్ వరంగల్ బాడీ బిల్డింగ్ లో కొనసాగిన ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో 50 కేజీల నుండి మొదలుకొని 90 కేజీల వరకు వివిధ విభాగాలలో నిర్వహించిన పోటీలలో బాడీ బిల్డర్లు తమ దేహ దారుఢ్యాన్ని, శరీరకండరాల సౌష్ట వాన్నివిక్షూస్తున్న క్రీడ అభి మానులతో పాటు న్యాయ నిర్ణేతల ముందు ప్రదర్శించారు.మిస్టర్ వరంగల్ బాడీ బిల్డింగ్ ఓవరాల్ టైటిల్ను ఎండి ఖాజాకైవసం చేసుకున్నారు విజయాలు నిలిచిన వారికి కార్పొరేటర్ మారుపళ్ళ రవి శిల్డ్ బహుమతులను అందించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన వరంగల్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమంలో హరి సింగ్ వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్, సురేష్ బసవరాజు కుమారస్వామి ఆడకు శ్రీనివాస్ రెడ్డి కుమారస్వామి సిద్ధంరాజు, రంజిత్, కడారి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

పురాతన నైనగుళ్ళ అభివృద్ధికి కృషి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పురాతన ఆలయాలైన నైనగుళ్ళ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని జాతీయ కాగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించు కుని శనివారం మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ, మానేరు పరివాహక ప్రాంతంలో పురాతన ఆలయాలైన నైనగుళ్ళ శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదం తో ప్రజలంత అష్టశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగాఉండాలని ఆకాంక్షించారు. నైనగుళ్ల ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తమవంతుబసహకారం ఉంటుందన్నారు. గతంలో నైనగుళ్లుకు రహదారి ఏర్పాటులో అటవీశాఖ అధికారులతో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇసుక మాఫియాలో భాగంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డుతో ఆలయానికి సందర్శకులు రావడానికి కాస్త పుణ్యమైన దక్కిందిన్నారు. నైనగుళ్లు ఎంతో శక్తివంతమైన,పవిత్రమైన పురాతన ఆలయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడితేల రాజయ్య, జెడ్పిటిసి ఐత కోమల రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, రాష్ట్ర కాంగ్రెస్ మత్స్య శాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, నాయకులు చిగురు సదానందం, కోడారి చిన మల్లయ్య, కొండ రాజమ్మ,సోషల్ మీడియా ఇంచార్జి నాగరాజు పాల్గొన్నారు.

నైనగుళ్ళను దర్శించుకున్న పుట్ట

మహ శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల మానేరు సమీపంలో ఉన్న పురాతన ఆలయాలైన నైనగుళ్ళ శ్రీమహరామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి మంథని బిఆర్ఎస్ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా జెడ్పీచైర్మన్ పుట్ట మధు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌కు ప్రత్యేక ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా పుట్ట మాట్లాడారు. నైనగుళ్ళ మహ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివద్ధికి ఎల్లవేళలా కషి చేస్తానన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, సర్పంచ్ లింగమూర్తి, నాయకులు యాదగిరి రావు, సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని దక్షిణ కాశీ అయిన కాళేశ్వరంలో అఘోర కినారాం బాబా ఆశ్రమం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి శనివారం శివ భక్తులు కట్ల పూర్ణచందర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం పూర్ణచందర్ మాట్లాడుతూ మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాశీ అఘోర పీఠాధిపతి అవధూత్ గౌతమ్ రాంబాబా ఆదేశానుసారం త్రివేణి సంగమం కాళేశ్వరంలో ఆశ్రమనిర్మాణం కొరకు మహాకాళీ, భైరవ ఆలయాల నిర్మాణాల కొరకు, బాబా కీనారాం ఆశ్రమం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యేని కోరడం జరిగిందని, దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్త బందం పానుగంటి శ్రీనివాస్, గెద్దాడ రాము, దూడ సుధాకర్, బట్టు సంపత్, దేవరకొండ ముత్తు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో ముందుకు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెల్లుతు న్నట్లుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారయణ రెడ్డి అన్నారు. మహాశివరాత్రి ఉ త్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పివినగర్ సమీపంలో ఉన్న పురాతనమైన కాకతీయ ఆలయాలైన నైనగుళ్ళను సందర్శించారు. ఆలయ కమిటీ ఆ యనకు సన్నాయి, మేళతాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు సి ఎన్ఆర్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామికృపతో భవిష్యత్తులో మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజల కు సేవలందించడమే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ఏఎమ్మార్ ధ్యేయం

నవతెలంగాణ-మల్హర్‌రావు



కార్మికుల సంక్షేమమే ఏఎమ్మార్ కంపెనీ ధ్యేయం అని కంపెనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఓసిపి బ్లాక్1లో గలని నందీశ్వర, కనకదుర్గా దేవి, గణపతి, సుబ్రమణ్యస్వామి, దత్తాత్రేయ, సాయినాథ, ఆంజనేయస్వామి నవగ్రహాఆలయాల్లో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సిఎండి మహేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గోమాతకు పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసి డెంట్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, హెచ్ఆర్ డిజిఎం రవికుమార్, పిఆర్ఓ మల్లేష్ ఏఎమ్మార్ అధికారులు పాల్గొన్నారు.

శివుడికి వెండి ముఖ కవచాలంకరణం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని గోవిందరాజస్వామి ఆలయంలో భవాని శంకర స్వామికి శనివారం వెండిముఖ కవచాలంకరణతో సుందరీకరించారు. 2,10,116 రూపాయల విలువ గలిగిన ఈ వెండిముఖ కవచాన్ని మండలంలోని మెరిట్‌స్కూల్ యాజమాన్యం గౌతమి రవి కిరణ్ దంపతులు స్వామివారికి బహూకరించారు. దాత ఇంటి నుండి గుడివరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చి ఆ దంపతులు అభిషేకాలు చేయించారు. అనంతరం గౌతమి రవికిరణ్ దంపతులు వెండి ముఖ కవచం ఆలయ కమిటీ సమక్షంలో స్వామి వారికి అలంకరించారు, పూజా అనంతరం ఆ దంపతులకు ఆలయ కమిటీ వారు పలువురు భక్తులు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆ దంపతులు అందజేశారు.

బ్రహ్మకుమారి సేవా కేంద్రంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహాశివరాత్రి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సీతా మహాలక్ష్మి దంపతులు పాల్గొని శివలింగానికి క్షీరాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, బీఆర్ఎస్ యూత్ విభాగం జిల్లా అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి దంపతులు, తేళ్ల శ్రీను, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, నూనావత్ అశోక్ పాల్గొన్నారు.



మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కారుకొండ, బీరోని మడవ, అల్లిగూడెం, కొత్త గుంపు, నర్సాపురం గ్రామాలలో గ్రూప్ మీటింగులు నిర్వహించి మహాధర్నాను జయప్రదం చేయాలని ఏజెన్సీ గ్రామాల ప్రజలకు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే పోడు భూములకు పట్టాలు వస్తాయని ఆశపడ్డ పోడు రైతులకు కెసిఆర్ పాలనలో నిరాశ మిగిలిందన్నారు. అధికారంలో వచ్చి 8 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ఒక్క గిరిజనుడికి పట్టా ఇవ్వలేదని, మూడు దఫాలుగా సర్వేలు నిర్వహించి చివరికి రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడి ప్రచారం చేస్తూ అరకొరగా కుటుంబానికి మూడు సెంట్లు నుండి రెండు మూడు ఎకరాలకు మించకుండా పట్టాలు ఇస్తానని ప్రచారం చేస్తున్నారని, ఇది కూడా ఎన్నికల్లో అధికారం కోసమే ఆడే నాటకం అని అన్నారు.మూడు ఎకరాల భూమి కొనుగోలు పథకం ఇంకా ప్రారంభికే నోచుకోలేదని, పైగా టైగర్ జోన్, అభయ అరణ్యాల పేరుతో ఆదివాసి గ్రామాలను ఖాళీ చేయించే కుట్రలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2026 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు అడవులను ధారాదత్తం చేసే, అటవీ హక్కులను నిర్వీర్యం చేసే, అటవీ సంరక్షణ నియమాలు-2022ను ఉపసంహరించాలని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలను అమలు చేస్తూ ఆదివాసీల అటవీ హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనియెడల ఆదివాసీ ప్రాంతాల నివసించే ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో భారత రైతు కూలీ సంఘం కార్యకర్తలు పి.సురేష్, పరిష్క వెంకన్న, కుంజ పుల్లన్న, పొడుగు వెంకన్న, పొడుగు ముతేష్, వెంకట నర్సమ్మ కమల, గంగరబోయిన వెంకట నర్సు, చంటి వెంకటయ్య, పడిగే రామ్మూర్తి, కుంజ ముసలయ్య పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని టేకుల గూడెం గ్రామంలో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జి ల్లాల వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియ హరిసింగ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడారు. సీఎం కేసీఆర్ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, యువ క్రీడాకారులకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగంతో పాటు మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైఎస్ ఎంపీపీ తాత గణేష్, సోసైటీ వైఎస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, యూత్ మండల అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ భానోత్ శీను నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కొండ్రెడ్డి సోమిరెడ్డి, పార్టీ మండల సెక్రెటరీ పొడుగు సుగుణ, తోటి కృష్ణ, బైరగళ్ల వీరబాబు సర్పంచ్ కల్తీ కృష్ణవేణి, అజ్మీరా వెంకటేష్, వట్టం రాంబాబు, వట్టం సుధాకర్, మోకాల రవి, మోకాల రంజిత్, కుర్సం భద్రం, ఇర్పు రాజేష్, క్రీడాకారులు గ్రామ ప్రజలు తరదరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

కరెంటు షాక్‌తో ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సుజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండ కింది నరసింహులు(38) విద్యుత్ షాక్‌తో మరణించడం జరిగిందన్నారు.బండారి రాజయ్య వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఇనుప చువ్వల ఫినిషింగ్ చేసి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వడంతో అటుగా వెళుతున్న నరసింహులు తాకడంతో విద్యుత్ షాక్ తగిలినట్లు తెలిపారు. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని వై జంక్షన్ ప్రాంతంలో రెండు వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన పలిశెట్టి శివ అనే డ్రైవర్ వాజేడు మండలం నుండి ఒక వ్యాపారికి చెందిన పశువులను హైదరాబాదుకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలో ఎటూర్ నాగారం వై జంక్షన్ వద్ద కర్నాటక వెళ్లే విద్యుత్ స్తంభాల లారీ ఆగి ఉంది. గమనించని శివ డీసీఎంను వేగంగా వెనకనుంచి ఢీ కొట్టాడు. దీంతో శివ కాలు విరిగిపోయి నుజ్జు, నుజ్జు అయి తీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్‌లో శివను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన ప్రమాద తీరును దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి సురేష్ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు సోమనర్సయ్య (50) గుండె పోటుతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, పాక శ్రీనివాస్, ఆవుల బాలయ్య, ఆవుల మహేష్, వెంకన్న, పాక యాకయ్య, నారబోయిన రాము, రాపోలు సోమేశ్వర్, అనపురం యాకయ్య ఉన్నారు.



రామప్పలో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

అధిక సంఖ్యలో హాజరైన భక్తజనం - కుటుంబ సమేతంగా జిల్లా కలెక్టర్ పూజలు

నవతెలంగాణ-ములుగు/వెంకటాపూర్

మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామప్ప దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. 18నుండి 20వరకు జరగనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రామప్ప దేవాలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు సుమారుగా లక్షవరకు రానున్నారని ఆయన తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయం ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సకల సౌకర్యాలతో రెవెన్యూ, దేవదాయ, పోలీస్ శాఖ సమన్వయంతో సేవలు అందించనున్నరని తెలిపారు.రామప్ప ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించే శివపార్వతుల కళ్యాణాన్ని భక్తులు తిలకించి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులు కావాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట వెంకటాపూర్ తహసిల్దార్ మంజుల, ఎంపీ ఓ మమత, దేవదాయశాఖ సిబ్బంది సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

హరహర మహాదేవ శంభోశంకర. ఓం నమః శివాయ.. ఇలా ముక్కంటి నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. శనివారం మహాశివరాత్రి సందర్భంగా వేకువజాము నుంచే భక్తజనంతో శైవక్షేత్రాలన్నీ కిటకిటలాడాయి. ములుగు జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి, ములుగు శివాలయం, ఇతర ఆలయాల్లో దర్శనం కోసంభక్తులు బారులు తీరారు. జాగరణ చేసే భక్తులు సాయంత్రం శివుని దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

ఆలయ ప్రాంగణంలోని వేదికపై మేళతాళాలు, వేద మంత్రోచ్చారణల నడుమ శివపార్వతుల కల్యాణం రాత్రి 10 గంటల సమయంలో అర్చకులు వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు తన్మయత్వం పొందారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా విద్యుద్దీప కాంతుల్లో రామప్ప దేవాలయం అందంగా కనిపించింది. అర్ధ రాత్రి లింగోద్భవ కాలం నుంచి తెల్లవారుజాము వరకు



అభిషేకాలు కొనసాగాయి.రాత్రంతా భక్తులు జాగరణ చేస్తూ పరమ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడిలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖులు జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య సతీమణితోపాటు ఓఎస్డి అశోక్ కుమార్, ప్రముఖ నటుడు చిరంజీవి కూతురు శ్రీజ రామలింగేశ్వరని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

రామప్పలో పోలీస్ బందోబస్తు

రామప్ప దేవాలయంలో శనివారం నుండి మూడు రోజులపాటు జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలకు 200



మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించినట్లు స్థానిక ఎస్సై ఎస్కే తాజుద్దీన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్కింగ్ రామప్ప సరస్సు రహదారి తూర్పు మొక్క ద్వారా ఆర్చి వద్ద బందోబస్తు భారీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

భక్తులకు ఇబ్బందులు కలగనివ్వం : తాసిల్దార్ మంజుల

రామప్ప దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని స్థానిక తహసిల్దార్ మంజుల తెలిపారు. శనివారం నుండి జాతర మూసే వరకు అందుబాటులో ఉండి అధికారులతో పరిశీలిస్తామని తెలిపారు.

రామప్పలో ఫైర్,108 సేవలు



నవతెలంగాణ-ములుగు

మహాశివరాత్రిజాతరను పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య ఆదేశాల మేరకు అత్య వసర సర్వీస్ 108 అంబులెన్స్, ఎఫ్అర్ బైక్ అంబులెన్స్‌ని రామప్పలో అందుబాటులో ఏర్పాటు చేసినట్లు 108 భూపాలపల్లి, ములుగు జిల్లాల మేనేజర్ మెరుగు నరేష్ శనివారం తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ మూడు రోజులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎమర్జెన్సీ సర్వీసెస్ సేవలు అందించడానికి రామప్పలోని క్యాంపు వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 108 సిబ్బంది, సాయి రెడ్డి, మధు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ

నవతెలంగాణ-ములుగు

మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయం ప్రాంగణంలో గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ హార్డ్వేర్ సహకారంతో గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని ములుగు ఓఎస్డి, ఇన్చార్జి ఏఎస్పి అశోక్ కుమార్, ములుగు సిఐ రంజిత్ కుమార్, ఎస్సై తాజుద్దీన్‌తో పాటు లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు ఉంటుందని లయన్ గంగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఓఎస్డి అశోక్ కుమార్ మాట్లాడుతూ రామప్పకు వచ్చే భక్తులకు మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, రామప్ప దేవాలయం ఈవో శ్రీనివాస్, ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చుంచు రమేష్,



కోశాధికారి మెరుగు రమేష్,లయన్స్ సభ్యులు సానికొమ్ము రవీందర్ రెడ్డి, కొండి సాంబశివ, గంగిశెట్టి శ్రీనివాస్, ఆడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

పరమ శివుడికి ప్రణమిల్లిన బచ్చన్నపేట

ఆలయాల్లో మార్మోగిన ఓంకార నాదం - పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఓంకార నాదాలు ప్రతిధ్వనించాయి.మండలంలోని గ్రామాల్లో ఉన్న ఆలయాలు భక్తులతో పులకించాయి. శంభో శంకర..హర హర మహాదేవ..అంటూ భక్తులు పరమేశ్వరుని మనసారా కొలిచారు. సిద్దేశ్వరుడిగా లోక ప్రసిద్ధి చెందిన స్వామి అనేక ఆలయాల్లో భిన్న రూపాల్లో అభిషేకాలు అందుకున్నారు.శనివారం పవిత్ర మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో పాల్గొనేందుకు వేల సంఖ్యలో కొడవటూరు సిద్దేశ్వర ఆలయం భక్తులతో నిండుకుంది.చేతిలో పండ్ల బుట్టలు, కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాలతో శివాలయాల వైపు అడుగులు వేశారు. మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. లింగ రూపుడై ఆవిర్భవించిన మహాశివుడిని ఉపవాస దీక్షతో అభిషేకిస్తే సర్వ సుఖాలు సిద్ధిస్తాయన్న విశ్వాసంతో భక్తులు ఆలయాల బాట పట్టారు. దీంతో ఆలయాలన్ని కిటకిటలాడాయి.

కొడవటూరులో...

మండలంలోని కొడవటూరులో కొలువైన సిద్దేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది తెల్లవారు 4 గంటల నుండి మొదలైన భక్తుల సందడి అర్ధరాత్రి వరకు ఏకధాటిగా కొనసాగింది. భక్తులు పిల్లాపాపలతో తరలివచ్చి క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించి స్వామివారిని దర్శించుకున్నారు. అనేక మంది వీఐపీలు కూడా ఆలయానికి తరలివచ్చి సిద్దేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఓం నమశివాయ ఆధ్వర్యంలో తెల్లవారుజామున మూడు గంటల వరకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు.

కల్యాణోత్సవం...

ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా తయారుచేసిన వేదికపై ఆది దంపతుల కళ్యాణోత్సవాన్ని సాయంత్రం 8 గంటల



కు వేదోక్తంగా నిర్వహించారు. ఆపై ఉత్సవ మూర్తులను అలంకరించి ఊరేగింపుగా వేదిక పైకి తీసుకువచ్చి ప్రతిష్ఠింప చేశారు.గణపతి పూజ, పుణ్యాహవచనం,నూతన వస్త్ర అలంకరణ, బాసిక ధారణ,జీలకర బెల్లం, యజ్ఞోపవీత ధారణ, వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకుడు ఓం నమశివాయ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు కళ్యాణోత్సవం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మేళ తాళాల మధ్య స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువచ్చి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి,సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీ నీల శైలజ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బొడియం చంద్రా రెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే



వెస్ట్ జోన్ డిసిపి సీతారాం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

పోలీసుల భారీ బందోబస్తు..

సిద్దేశ్వర ఆలయంశివరాత్రి మహొత్సవ కార్యక్రమం భక్తజనులతో కిటకిటలాడుతుండడంతో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహిస్తున్నట్లు అలాగే సీసీ కెమెరాలు నిఘా కూడా ఏర్పాటు చేసినట్లు డిసిపి సీతారాం తెలిపారు. ఏసిపి దేవేందర్ రెడ్డి, నిర్మిత సిఐ నాగబాబు, ఎస్ఐ సజన్ కుమార్ సిబ్బంది ఆలయ పరిసరాల వద్ద ఉండి ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఈకార్యక్రమంలో అర్చకులు మహాశివుడు, సదాశివుడు, ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, అధికారులు చల్ల రాజేందర్ రెడ్డి, భాను ప్రసాద్, లక్ష్మీ కాంత్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

మూకదాడులను ఖండించండి

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపెల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్పూర్ జిల్లా గటీవీక గ్రామంలో నజీర్ (25), జూనా (35)అనే ఇద్దరు యువకులను సజీవ దహనం చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రవి శనివారం ఒక ప్రకటనలో కోరారు. మాంసం వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న ఇద్దరు ముస్లిం యువకులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి రెండు రోజుల తర్వాత హర్యానా రాష్ట్రంలోని లోహారు గ్రామంలో కాల్చి బూడిద చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా రకరకాల పేర్లతో, రకరకాల రూపాలలో మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న మూకదాడులు అడ్డుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని ఆరోపించారు.గతంలో ఇలానే ఉత్తరప్రదేశ్లో, అనేకచోట్ల హర్యానా, కాశ్మీర్లో, కర్ణాటకలో ఇలా అనేకచోట్ల సంఘటనలు జరిగితే పూర్తి విచారణ జరిపి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, ఆర్ఎస్ఎస్, బహిరంగదళ్ లాంటి సంస్థల నాయకులు మాట్లాడుతున్న తీరు మూకదాడులను ప్రోత్సహించే విధంగా ఉందని మా పార్టీ ఆరోపిస్తుందని ఆయన పేర్కొన్నారు. బిబిసి వారి ఆఫీసులపై దాడులు, ఆదాని అవినీతి నేర సామ్రాజ్య విచారణకు సిద్ధం కాకపోవటం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చటం, భారత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని రాజ్యాంగం రావడానికి కుట్రలు చేయటం, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలను తగ్గించకపోవడం లాంటి అనేక సమస్యలను పక్కదారి పట్టిస్తూ ఇలాంటి మూక దాడులను నిర్వహించడం నిత్యకమైనాయని ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, దేశభక్తులు ఐక్య ఉద్యమాలు నిర్వహించి ఇలాంటి మూకదారులను నిరోధించాలని ప్రజాపంథా కోరుతుందని, ముస్లిం యువకుల సజీవ దహనంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణకు ఆదేశించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రామకృష్ణ పరమహంస జన్మదినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని రామ కృష్ణ విద్యాలయంలో భగవాన్ శ్రీ రామ కృష్ణ పరమహంస జన్మదినోత్సవం, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచల యోగ ఫౌండేషన్ అధ్యక్షులు,ప్రవాస భారతీయులు రాపెల్లి శ్రీధరాచార్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస జీవితం ఆచరణీయమని, ఆయన బోధనలు ఆధ్యాత్మికమైన, దైవికమైనవని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి చెడులను గ్రహించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు, గత సంవత్సరం ఎస్ఎస్‌సీలో 10జీపీఏ సాధించిన తడకపల్లి ఉమేష్ విద్యార్థికి స్కూల్ యాజమాన్యం పది వేల రూపాయల పారితోషికాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కరికె ప్రసాద్ బాబు, కరికె ఊర్మిళ, ప్రిన్సిపాల్ నిమ్మ రామిరెడ్డి,ఆచార్యులు కర్ణాకర్ రెడ్డి, భాస్కర్, మహేష్, నూరిన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కుదిరిన ఒప్పందం - పెరిగిన పెంకు కార్మికుల వేతనాలు

నవతెలంగాణ-బయ్యారం

భద్రాద్రి కొత్తగూడెం, మహ-బాద్ జిల్లాలలోని పెంకు కార్మికులకు సంబంధించిన వేతనాలు, సౌకర్యాలపై రెండు జిల్లాల యజమానులు, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. గత రెండు నెలలుగా యజమానులు మొండిగా ఉండటం వల్ల చర్చలలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. శనివారం జరిగిన చర్చలలో సానుకూలంగా రావడంతో చర్యలు ఫలప్రదం అయినాయి, ఇరుపక్షాలకు ఒక అంగీకారానికి రావడంతో కార్మికుల వేతనాలు సౌకర్యాలపై ఒప్పందం కుదిరింది. 2023 జనవరి 1 నుండి అమలు జరిగే ఒప్పందంలో దినసరి కూలీ పనికి రోజుకు రూ.25.లు పెరిగి, మహిళలకు రూ.315లు, పురుషులకు రూ. 325లు ఇవ్వడం జరుగుతుందని, కాంట్రాక్టు రేట్లపై గత వేతనాలపై 8శాతం పెరుగుదల ఉంటుందని,



నెలసరి వేతనాలపై 10 వేల లోపు జీతం పొందుతున్న వారికి 9శాతం,10వేలపైన జీతం పొందుతున్న వారికి 8 శాతం గత వేతనాల పై పెరుగుదల ఉంటుంది. ఆంధ్ర కార్మికులకు బోనస్ గతంలో ఉన్న దానికి అదనంగా రూ. 50.లు పెంచి ఇవ్వడం జరుగుతుందని, పెంకు పరిశ్రమలలో కార్మికులందరికీ ఆదివారం సెలవు దినంగా ఉంటుందని, 2023 జనవరి నుండి చెల్లించాల్సిన వేతనాల బకాయిలు వెంటనే చెల్లించడం జరుగుతుందని, గతంలో అమలులో ఉన్న సౌకర్యాలు, సెలవులు, సాంప్రదాయాలు, పిఎఫ్, ఈఎస్ఐ, నష్టపరిహారం ఇతర సౌకర్యాలు అన్ని యధావిధిగా అమలులో ఉంటాయని సంఘ నాయకులు తెలిపారు. ఈ చర్చలలో యూనియన్ తరపున టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు యం. ఏసు, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే. సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్కె. మదార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రామ్ సింగ్, కార్యదర్శి ఏపూరి వీరభద్రం నాయకత్వం వహించారు. యజమానుల తరపున బెల్లం వెంకటేశ్వరరావు, అనిల్, విక్రంరెడ్డి, అరవింద్, రమేష్, పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ చర్చల్లో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మూతి రాంబాబు, శ్రీరాములు, సనప రాంబాబు, దుర్గాప్రసాద్, పాష, శంకర్, లింగ్యా. లక్ష్మి నారాయణ, శివ, శంకర్, కోటేశ్, రాఘవులు, రవి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

ఉషా దయాకర్ రావు సేవలు మరువలేనివి







నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పేదలకు చేస్తున్న సేవలు మరువలేనివని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత సీతారాములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉషా దయాకర్ రావు జన్మదినం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పసుమర్తి శాంత ఆధ్వర్యంలో మహిళ పార్టీ నాయకురాలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకురాలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతా మాట్లాడారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్‌గా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, మంత్రి దయాకర్ రావుకు చేదోడు వాదోడుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని కొనియాడారు. ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పంజా కల్పన,మహిళ మండల, పట్టణ అధ్యక్షులు ఎస్.కె రేష్మ, యశోద,మహిళాసర్పంచ్లు సట్ల నాగలక్ష్మి, బానోత్ యాకమ్మ, ఎంపిటిసి వల్లపు గోపమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు దొంగరి రేవతి, తూర్పాటి సంగీత, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కుర్ర కవిత, గుండాల యకాంత, మహిళ నాయకు రాలు మాడుగుల పుల్లమ్మ, జాటోత్ అమల, విజయ, ధన లక్ష్మి పద్మ, సమ్మక్క, ఎన్నమనేని శ్రీదేవి, లలిత, వెన్నెల, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకురాల్లు పాల్గొన్నారు.

ఘనంగా ఉషాదయాకర్ రావు జన్మదిన వేడుకలు

పెద్దవంగర : ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషాదయాకర్ రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి దంపతులు పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో నిరుపేద ప్రజలకు అన్ని తానై సహాయం అందిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించి అందరి చేత మన్ననలు పొందారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు బొమ్మెరబోయిన రాజు, కనుకుంట్ల వెంకన్న, ఎదునూరి శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, భూక్యా దస్రు, బొమ్మిడి కష్టా రెడ్డి, మల్లికార్జున చారి, ఈరెంటి శ్రీనివాస్, అనపురం రవి, కాసాని హరీష్, బానోత్ చంద్రశేఖర్, రాసాల సమ్మయ్య, గాజుల శోభ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాజుపేట విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



నవతెలంగాణ-మంగపేట

కోరమండల్ గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ స్కీంలో నిర్వహించిన ములుగు జిల్లా స్థాయిలో పోటీ పరీక్షల్లో రాజుపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన మోహన్ అంజలి, ఎస్కే.రెజీనాలు ప్రథమ, ద్వితీయ బహుమతుల కింద నగదు గెల్చుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థినికి 5 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థినికి 3 వేల 500 రూపాయలను శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, విద్యార్థులు అభినందించారు.

వ్యకాస జాతీయ జనరల్ బాడీ కమిటీ సభ్యులుగా వెంకట్రాజం



నవతెలంగాణ-జనగామడెస్క్

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ జనరల్ కౌన్సిల్ సభ్యునిగా జనగామ జిల్లాకు చెందిన ఏదునూరి వెంకటరాజం ఎన్నికయ్యారు. ఈనెల 15వ తేదీ నుండి 18 తేదీలలో పశ్చిమబెంగాల్లోని హౌరాలో నిర్వహించిన అఖిల భారత వ్యాకాస 18వ జాతీయ మహాసభలో జరిగిన ఎన్నికల్లో వెంకట్రాజం ఎన్నికైనట్లు ప్రకటించారు. జనగామ జిల్లాకు చెందిన వెంకట్రాజం వ్యాకాసా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ జాతీయ జనరల్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక కావడంపట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో జరుగుతున్న ప్రజాఉద్యమాలు, కార్మికుల హక్కుల కోసం నిర్వహిస్తున్న పోరాటాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తనసేవలను గుర్తించి వ్యాకాస జాతీయ జనరల్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల ఆ సంఘం జాతీయ నాయకులకు వెంకట్రాజం కృతజ్ఞతలు తెలిపారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయి : మంత్రి



నవతెలంగాణ-జనగామడెస్క్

ఐక్యమత్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం కబడ్డీ క్రీడాకారుల సు పరిచయం చేసుకున్న మంత్రి ఎర్రబెల్లి తన మనవడితో కలిసి కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బీఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్ పాల్గొన్నారు.

వ్యక్తిపై పీడీ యాక్ట్ నమోదు



నవతెలంగాణ-తొర్రూరు

గుడుంబా నియంత్రణకు తీసుకుంటున్న అటిష్టమైన చర్యలలో భాగంగా గూగులోతు అనిల్ పై శనివారం పీడీ యాక్ట్ నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. వరంగల్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌ల ఆదేశాల మేరకు గుడుంబా నియంత్రణకుగాను పటిష్టమైన చర్యలలో భాగంగా అనిల్ పై ముందస్తు నిర్బంధ ఉత్తర్వులు జిల్లా మద్య నిషేధ అధికారి బి. కిరణ్ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ శశాంక ఆమోదంతో నిర్బంధ ఉత్తర్వులను జారీ చేశారని ఆయన తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కుమ్మనపల్లి తండాకు చెందిన గుగులోతు అనిల్ (23) అంతర్ జిల్లా నేరస్థుడని ఇతని పై పలు గుడుంబా రవాణా కేసులు ఉన్నాయని, ఇతనిని పలుమార్లు హెచ్చరించిన పద్ధతి మార్చుకోలేదని తెలిపారు. యువతకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని దురాశతో అక్రమ మార్గాల అనుసరించినట్లయితే అందుకు చర్యలు తీవ్రంగా ఉంటాయని యువతను ఎక్సైజ్ సిఐ వరద శ్రీనివాసులు హెచ్చరించారు.

వెంకట సుబ్బా రెడ్డికి నివాళి

నవతెలంగాణ-ములుగు

మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన మారంరెడ్డి వెంకట సుబ్బా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ శనివారం వెంకట సుబ్బా రెడ్డి, మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు సుభాష్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సాని కొమ్ము రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సాని కొమ్ము అది రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, భోగం కుమారస్వామి, బల్గురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు అడుగుల లోతు తేడాతో హైవే నిర్మాణం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో 163వ జాతీయ రహదారి నిర్మాణం నిబంధనల ప్రకారం కొనసాగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మేరకు శనివారం లోతట్టు ప్రాంత స్థానికులు 163వ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పాత నిర్మాణం ఉన్న హైవేకి చివరి ప్రాంతంలో నిర్మిస్తున్న రహదారి నిర్మాణానికి సుమారు 6 అడుగుల వ్యత్యాసం ఉందని గుత్తేదారు ఇంజనీర్ లే తెలుపుతున్నారన్నారు. గతంలో జాతీయ రహదారిని నిర్మించిన గుత్తేదారు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మరియు కొండెంగలమూరి ప్రాంతంలో నిబంధనలకు అనుగుణంగా ఎత్తు పెంచి నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆరు అడుగుల లోతు ఉన్నప్పటికీని పాత రహదారి పనులనే కొనసాగించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మరిన్ని నిధులను కేటాయించి అయినా సరే రహదారిని ఎత్తు పెంచి నిర్మించాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మిస్తున్న మోరీలను కూడా యథావిధిగానే కొనసాగిస్తున్నారని నీరు అధికంగా వెళ్లే ఏర్పాటు చేయడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే వర్షాకాలంలో వరద ఉధృతి పెరిగి ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడక తప్పదని అంటున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి రహదారిని ఎత్తు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పసర ప్రాంతంలో గతంలో నిర్మించిన మాదిరిగానే ఈ రహదారిని కూడా నిర్మించాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దినేని రామరాజు, కందుల కుమారస్వామి, రవితేజ, చేరి అశోక్ రెడ్డి, కొల్లూరి సంతోష్, నర్సిరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

జార్జిరెడ్డి సొంత నిధులతో గ్రామాభివృద్ధి



నవతెలంగాణ-తరిగొప్పుల

సేవ చేయాలన్న ఆలోచన, కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించారు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బిరెడ్డి జార్జి రెడ్డి. మండల పరిధిలోని మరియాపురం గ్రామాన్ని తెలంగాణ ప్రభుత్వం నూతన గ్రామ పంచా యతీగా ఏర్పాటు చేసిన తర్వాత సర్పంచ్‌గా ఎన్నుకోబడిన దగ్గర నుండి తమ సొంత నిధులతో అనేక కార్యక్రమాలు వారి తల్లిదండ్రులు ఐన బిరెడ్డి. శౌరీలమ్మ-మర్రెడ్డి గార్ల జ్ఞాపకార్థం కొన్ని లక్షల రూపాయలు వేచించి ఇప్పటికే అనేక గ్రామాభివృద్ధి కార్యక్రమాలు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసి మండలంలోని అన్ని గ్రామాలలో కన్న మిన్నగా అభివృద్ధి చెందిన గ్రామంగా ముందంజలో నిలుపుటలో విజయం సాధించారు. మరో ముందడుగు వేసి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో సర్పంచ్ తమ నిధులతో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుమారు 5 లక్షల వ్యయం గల జిమ్ పరికరాలను క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్న మన శరీర, ఆరోగ్యాన్ని మించిన ఆస్తులు, అంతస్తులు ఉండవని, అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారని గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. గ్రామానికి ఆయన చేసిన సేవలకు ఆ భగవంతుడు వారి కుటుంబాన్ని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో దీవించాలని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి : ఆర్డీవో

నవతెలంగాణ-తొర్రూరు

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తొర్రూరు ఆర్డీవో ఎల్.రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి ఉషా దయాకర్ రావు జన్మ దిన పురస్కరించుకొని శ్రీవాణి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు శ్రీమతి డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిందు శ్రీనివాస్,నాగవాణి,దామర సురేష్, కందగట్ల సులోచనల సహకారంతో అంగన్వాడి సెంటర్లకి 15 బరువు తూచే యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగమణితో కలిసి ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్‌గా ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు అనేక సామాజిక కార్యక్రమాలను సమాజంలో ఉన్న వెనుకబడిన వర్గాలకు అందిస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మచ్చ సోమయ్య, సూపర్వైజర్‌లు గౌసియా, సునీత, విమల, అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-జనగామ డెస్క్

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణిఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పుట్టినరోజు వేడుకలు శనివారం మండలంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిపారు.ఉషా దయాకర్ రావు పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఉషకు శుభాకాంక్షలు తెలిపారు.

శివనామస్మరణతో మార్మోగిన సోమన్న ఆలయం

దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దంపతులు

నవతెలంగాణ-జనగామ డెస్క్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తుల సందడితో శివనామ స్మరణతో మార్మోంగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సోమన్న ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి



దయాకర్ రావు దంపతులు, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, జనగామ,పరకాలఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దంపతులు, చల్ల ధర్మారెడ్డి దంపతులు, డిఆర్‌డిఏ పిడి రామ్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ కృష్ణవేణిలు పాల్గొని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ జరుపుల బాలునాయక్,జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈవో నండూరి రజినీకుమారి, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, మైసిరెడ్డి, ధర్మకర్తలు, అర్చకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద దాడులను ఖండించండి

స్వేచ్ఛ జేఏసీ బాధ్యులు రషీద్




నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో జరుగుతున్న మతోన్మాదాల దాడులను ఖండించాలని స్వేచ్ఛ జేఏసీ బాధ్యులు రషీద్ పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ సెంటర్ మహబూబాబాద్‌లో స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో పదవ తరగతి పాఠ్యపుస్తకంలోని భాగ్యరెడ్డి వర్మ జీవిత చరిత్రకు చెందిన భాగ్యోదయం బహిరంగ బోధన కార్యక్రమం మహబూబాద్ స్వేచ్ఛజేఏసీ బాధ్యులు రషీద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠాన్ని టిపిటిఎఫ్ కార్యకర్త తెలుగు స్కూల్ అసిస్టెంట్ ఆగుర్తి సురేష్ బోధించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ కులం పేరిట దోపిడీ పీడన అణిచివేతల నుండి దళితులను కాపాడేందుకు తన జీవితాన్ని అర్పించిన ఆధునిక ఆలోచనపరులు అని అన్నారు. దక్కన్ విప్లవ నాయకుడు, జ్యోతిబాపూలే బాటలో అంబేద్కర్ కంటే ముందే తెలుగు నాట దళిత ఆత్మగౌరవ పతాకాన్ని రెపరెపలాడించిన తొలి తెలుగు దళిత కిరణంఅని అన్నారు.మనుషులంతా పుట్టుకతో సమానమని ఎవరు ఎక్కువ ఎవరు తక్కువ కాదని తెలుసుకునేటట్లు సమాజ చైతన్యాన్ని తీసుకురావడానికి అవిరల కృషిచేసిన దళిత జనోద్ధారకుడు భాగ్య రెడ్డి వర్మ అని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం పాటుపడిన భాగ్యరెడ్డి వర్మ పాఠాన్ని పదవ తరగతి తెలుగులో ప్రచురించి భావితరాలకు తెలియజేయడం శుభసూచకమని భావిస్తున్నామన్నారు.ఇటీవల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ, మానవీయ ఆలోచనలను కల్పిస్తూ వాస్తవవిషయాలను విడమర్చి చెబుతున్నా ఉపాధ్యాయులపై మతోన్మాద దాడులను కొనసాగించడం తిరోగమన వైఖరి అని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన సెక్యులర్ విధానాన్ని కాపాడుకోవాలని, దానిని రక్షించవలసిన కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు మతోన్మాదాన్ని ప్రోత్సహించడం, భిన్న అభిప్రాయాలపై ఉక్కు పాదాన్ని మోపడం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. మతోన్మాద దాడులను, నిర్బంధాలను నిరసిస్తూ భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్ల వద్ద ఆయన పాఠాన్ని బహిరంగంగా బోధించాలని నిర్ణయించిందని తెలిపింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మండల వెంకన్న,హెచ్.లింగ్య, గుజ్జు దేవేందర్, ప్రజాపంథానాయకులు కొత్తపల్లి రవి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, టీపీటీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీశైలం, టీపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి మైసా శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు దుడ్డేల రామ్మూర్తి, గూగుల్ భీమా నాయక్, పైండ్ల యాకయ్య, మనోజ్, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.గోవర్ధన్,తండ సదానందం, బాధ్యులు బి.రమేష్, ఎస్.విష్ణువర్ధన్, ఎం.సదయ్య, మాలోత్ భావ్ సింగ్, తాజుద్దీన్, పీడీఎస్‌యూ నాయకులు బోనగిరి మధు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ : పోరిక రవీందర్

ములుగు: బడుగు బలహీన దళిత వర్గాల కోసం నిరంతరం ఉద్యమించిన మహోన్నత వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా టి.బి ప్రోగ్రాం అధికారి, జాగృతి జిల్లా అధ్యక్షులు పోరిక రవీందర్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు భాగ్యోదయం అనే పాఠం పదవ తరగతిలోని తెలుగు పుస్తకంలో అతని చరిత్రను బహిరంగంగా పాఠం బోధించడం స్వేచ్ఛ జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీబి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పోరిక రవీందర్ హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దళితుల కోసం నిరంతర ఉద్యమం నిర్వహించిన మహోన్నతమైన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని డాక్టర్ పోరికి రవీందర్ అన్నారు. ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తమ జాతి జనుల బాగుకోసం చిన్నప్పటి నుండే అంకితమైన భాగ్యరెడ్డి వర్మ 1888లో జన్మించినాడని, ఆయన చిన్నప్పుడు చదువుకున్న చదివే ఆయన జీవిత గమనాన్ని నిర్దేశించిందని ఆయన అన్నారు. సామాజిక స్వచ్ఛత గురించి చెప్పి తన జాతి జనులను ఏకతాటిపై నడపగలిగాడని ఆయన అన్నారు. ఆయన అంటరాని వర్గాల ఉన్నతి కోసం సంస్కరణలు మొదలుపెట్టాడు. ఏమి ఆశించకుండా తమకోసం ఎప్పటికీ పనిచేసే ఆయనది చూచి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు నల్లిగంటి చంద్రమౌళి, ప్రజాసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన వ్యవస్థాపక అధ్యక్షులు పెండెల సాంబయ్య, జేఏసీ నాయకులు చల్లగుండ ప్రకాష్ రెడ్డి, గుట్టమిది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు, పి.ఆగయ్య, రిటైర్డ్ ఏఈ, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు రత్నం రాజేందర్, తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జిల్లా జేఏసీ కో-కన్వేర్ గుల్లగట్టు సంజీవ, వైయస్సార్ టిపి జిల్లా నాయకులు దేవ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కందగట్ల సారయ్య, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్, అంబేద్కర్ మండల కార్యదర్శి గడ్డం క్రాంతి కుమార్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కుర్రి దినకర్, కొమురన్న, ల్యాదెళ్ల అశోక్ టిఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మాడ జీవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దర్శనాల సంజీవ మాదిగ, హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుల ల్యాదెల్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కంఠ మహేశ్వరస్వామి బోనాలు



నవతెలంగాణ-గార్ల

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కంఠ మహేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా బోనాల మహోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గౌడ కులస్తుల ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసిన బోనాలతో మండల కేంద్రంలో పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతో ఆటపాటలతో బయలుదేరి గౌడకులస్తుల ఇలవేల్పు అయిన శ్రీ కంఠ మహేశ్వరస్వామి ఆలయంకు చేరుకొని స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మండా రవి గౌడ్, కోలా కుమార్ గౌడ్, సభ్యులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ కందునూరి మహేశ్వరరావు, విజయ రాముడు, కందునూరి శ్రీనివాస్, టి.కృష్ణగౌడ్, కుమార్‌గౌడ్, బి.రాము, సత్యనారాయణ, సతీష్,టి.నాగరాజు,యం శ్రీను, కె.శివ, రంజిత్, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి గుడికి మైక్ సెట్ విరాళం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి సుగుణమ్మ గారి జ్ఞాపకార్థం వారి భర్త వెంకటయ్య వారి కుమారులు సాంబరాజు సంపత్ 15,000 విలువగల మైక్ సెట్ ను విరాళంగా ఆంజనేయ స్వామి గుడికి స్థానిక సర్పంచ్ తాటికాయల అశోక్ సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగయ్య, రాజు, సంజీవ, సాయిలు, యాకయ్య, సంతోష్, కుమార్, మల్లేష్, మనోహర్ రెడ్డి, సోమయ్య, నాగయ్య, రాజశేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సిగ్గుమాలిన చర్య

నవతెలంగాణ-ములుగు

మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం బిజెపి ది సిగ్గుమాలిన చర్య అని బీఎస్పీ జిల్లా ఇన్చార్జీలు మైస సతీష్, శనిగరపు నరేష్ కుమార్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో వచ్చాక దాడులు, హత్యాచారాలు అవినీతి మీతి మీరిపోయిందన్నారు. ప్రభుత్వ ఆస్తులు అన్ని కూడా ఆదానికి కట్టబెడుతున్నారని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ చేసే అల్లర్లను బయటపెట్టినందుకు బిబిసి న్యూస్ ఛానెల్ ను బ్యాన్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు. మీడియా గొంతు నొక్కిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడలేదని మీకు కూడా బుద్ధి చెప్పే రోజులు దగ్గరే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ ఎంపెల్లి వీరస్వామి, నియోజకవర్గ అధ్యక్షులు పసులాది ముఖేష్, జిల్లా నాయకులు కలువల నరేష్, డొంక చిన్ని, జన్ను శ్రీకాంత్, చాగంటి రమేష్, వేల్పు గొండ రఘువీర్, సలీం, సంగి సందీప్, అనుము కుమార్ పాల్గొన్నారు.

రామప్పలో వైద్య శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-ములుగు

ప్రఖ్యాత రామప్ప రామలింగేశ్వర ఆలయం ఆవరణలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన 260 మందిని పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దాంతోపాటు ఆలయంలో ఒక వ్యక్తి కళ్ళు తిరిగి పడిపోగా స్పందించిన డాక్టర్ శ్రీకాంత్ ప్రథమ చికిత్స అందించారు. మరో వ్యక్తికి ఫిట్స్ రాగా ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ భవ్య, డాక్టర్ సంఘమిత్ర, సిహెచ్‌ఓ సదానందం, పిహెచ్ఎన్ శోభ, ఏఎన్ఎంలు పి స్వర్ణలత, సిహెచ్ స్వర్ణలత, నిరోష స్టాఫ్ నర్స్ సంధ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణం



పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-జనగామ డెస్క్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం శివ పార్వతుల కళ్యాణం కమనీయంగా జరిగింది. శివ పార్వతుల కళ్యాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు బోనాలతో, కోలాటాలతో, డప్పు వాయిద్యాలతో అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. శివపార్వతుల కళ్యాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులతో పాటు, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య దంపతులు, జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ దంపతులు, జనగామ డిసిపి సీతారాం దంపతులు, వర్ధన్నపేట ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు దంపతులు, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో కృష్ణవేణి, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, ఈవో నండూరి రజిని కుమారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు దంపతులతో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ 420 సన్నాసి : షర్మిల

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ 420 అని, ఎన్నికల ముందు పోడు భూములకు పట్టాలిస్తానని కుర్చీ వేసుకుని కూర్చుంటానని హామీ ఇచ్చిన కేసీఆర్ అసెంబ్లీలో ఆదివాసులకు గిరిజనులకు పోడు భూమిపై హక్కు లేదని చెప్పడం సన్నాసి మాటలు అని వైయస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. షర్మిల యాత్ర శనివారం మహానుకోటకు చేరుకుంది. ఇందిరాగాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఫామ్ హౌస్‌లో పడుకొని ఒక రోజు కూడా సచివాలయానికి రాణి దరిద్రపు చేతగాని 420 ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. తెలంగాణ పేరుతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ మోసం చేశారని విమర్శించారు. ఎస్టీల రిజర్వేషన్ పై ముఖ్యమంత్రి కేసీఆర్ మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీయడం లేదని విమర్శించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాఫియా అని కబ్జాకోరని కొజ్జా అని విమర్శించారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ పెద్ద కబ్జాకోరు ఆట కదా చెరువులు శిఖం భూములు గిరిజన భూములు ప్రభుత్వ భూములు కబ్జా చేశారట కదా అని విమర్శించారు. ఎంపీ కవితకు రాజకీయ బిక్షపెట్టి ఎమ్మెల్యేని చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. కవితకు నియోజకవర్గ ఫండు ఏడాదికి ఐదు కోట్ల రూపాయలు వస్తున్నాయని ఆ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ తెలంగాణ పార్టీని గెలిపిస్తే బెల్ట్ షాపులు రద్దు చేస్తామని వైయస్సార్ సంక్షేమ రాజ్యాన్ని తెస్తానని అన్నారు

ప్రజలు బాగుపడాలంటే కెసిఆర్ పాలన పోవాల్సిందే...

నెల్లికుదురు : ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఈ అవినీతి పాలన కెసిఆర్ ప్రభుత్వాన్ని పారదోరాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైయస్ఆర్ టీపీ అధినేత్రి వైయస్సార్ షర్మిల పిలుపు నిచ్చారు. మండలంలోని వావిలాల గ్రామం వద్ద శనివారం ఆమె మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వాన్ని తప్పించాలని దానికి ప్రజలంతా ఐకమత్యంతో ఉండి కేసీఆర్ ప్రభుత్వం పై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వైయస్ఆర్టిపి జిల్లా యూత్ అధ్యక్షుడు గుగులోతు రాము నాయక్, సునీత తదితరులు పాల్గొన్నారు.




పంభాపూర్ ఆలయానికి పోటెత్తిన భక్తజనం



నవతెలంగాణ-తాడ్వాయి

శివనామ స్మరణతో తాడ్వాయి మండలం మారు మోగింది. శనివారం మహాశివరాత్రి కావడంతో మండల వ్యాప్తంగా, సరిహద్దు జిల్లాలలోని, సరిహద్దు మండలాల భక్తులు ఉదయం నుంచే కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలు ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. మండల కేంద్రంలోని, పంభాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి క్షేత్రాలు భక్తి జనసంద్రంగా మారాయి. మహాశివరాత్రి సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎల్లబోయిన ఝాన్సీ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డుమెంబర్ పోలబోయిన కుమార్, గుడి నిర్వాహకురాలు ప్రధాన పూజారి నాలి పుల్లక్క, నాలి రవి, నాలి వెంకటేష్‌లు అన్ని సౌకర్యాలు కల్పించారు.

శైవ క్షేత్రాల్లో మార్మోగిన శివనామ స్మరణం



నవతెలంగాణ-మంగపేట

శనివారం మహా శివరాత్రిని పురష్కరించుకోని మండలంలోని శైవ క్షేత్రాల్లో భక్తుల శివనామ స్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుండే మహిళలు మండలంలోని పవిత్ర గోదావరి నదికి చేరుకుని భక్తి శ్రద్ధలతో స్నానాలు చేసి ఆలయాలు చేరుకుని శివాలయాల్లోని శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్రశేఖర స్వామి ఆలయం, మల్లూరు శంభులింగేశ్వర ఆలయం, రాజుపేట కొండలింగేశ్వర ఆలయాల్లో కమిటీ సభ్యులు సందర్శకుల రాకను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్రశేఖర ఆలయాన్ని విద్యుత్దీపాలంకరణలతో తీర్చిదిద్దారు. దైవ దర్శణానికి వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిర్లు, తాగునీటి వసతి, దర్శణానంతరం తీర్థప్రసాదాలను అందజేయనున్నట్లు చైర్మన్ నరేష్ రెడ్డి తెలిపారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మహాశివరాత్రి వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. చల్వాయి గోవిందరావుపేట ప్రాజెక్టు నగర్ గ్రామాలలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. మహిళలు వారి కుటుంబ సభ్యులతో కలిసి శివాలయాలకు వెళ్లి అర్చనలు, దీపారాధనలు చేసి ఒక్కపొద్దులు ఉన్నారు.

ఘనంగా శివ కళ్యాణ వేడుకలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి శ్రీరామగిరి మునిగలవేడు పెల్లి కూతురు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆలయాలలో శివ కళ్యాణ వేడుకలను ప్రజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో శివాలయంలోని నెల్లికుదురు మండల శివాలయంలో శ్రీ రామగిరి గ్రామంలో రంగనాయక ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి. వేద పండితుడు బూరుగడ్డ సంపత్ కుమార్ ఆచార్యులు హోమం పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ నైవేద్యం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చింతకుంట్ల యాకన్న, బీరవెల్లి యాదగిరి రెడ్డి, డొనేకన జ్యోతి శ్రీనివాస్, నల్లని నవీన్ రావు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివుని దర్శనం భక్తులు బారులు తీరారు. గూడూరు మండలం కేంద్రంతోపాటు, వివిధ గ్రామాల భక్తులు భారీగా శనివారం ఉదయం శివాలయం దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ తరపున శివాలయం కమిటీ చైర్మన్ ఏపూరి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో భక్తులకు ఏర్పాట్లు చేశారు. శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భక్తులు భారీసంఖ్యలో వచ్చారు. మహాశివరాత్రి రోజున కులాలకు మతాలకు అతీ తంగా మహబూబాబాద్ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం సనాతన శివాలయాన్ని దర్శించి అభిషేకం, అర్చన చేశారు. వారికి ఆలయ కమిటీ తరపున శివాలయ ఆలయ కమిటి శాశ్వత చైర్మన్ డాక్టర్ ఏపూర్ రవీందర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఎస్ఎస్సి ప్రాంతమైన మట్టవాడ గ్రామపంచాయతీ నెలవంచ ఏజెన్సీ గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల మధ్య శివపార్వతుల కళ్యాణమహోత్సవం నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలో గుట్టల మధ్య నిర్వహించే ఈ మహోత్సవానికి చుట్టుపక్కల ఏజెన్సీ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బీరం శ్రీపాల్ రెడ్డి కార్యదర్శి శివ, గాదెసాగర్, శ్రీనివాస్, జలగం కిషన్ రావు, దారం శ్రీనివాస్, భాషిపాక నవీన్ కుమార్, మండల మల్లేష్, శివ,బండారి యుగెందర్, గొడుగు మునేశ్, దానబొయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...



నేడు మహాశివరాత్రి సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో పురాతనమైన సనాతన శివాలయంలో శనివారం రాత్రి మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయం కొచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరి రవీందర్ రెడ్డి ఆహ్వానించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, నాయకులు సంపత్ రావు, కటార్ సింగ్ సమ్మక్క, పేసరి శివ, రహీమ్ పాషా, నవీన్, విజయ్, సురేశ్, శ్రీహరి, విజయ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని మండల వ్యాప్తంగా శివాలయాలు ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం వీరన్న గుట్ట బోనాలు సమర్పించారు. అత్యంత వైభవంగా రంగ రంగ వైభవంగా మహా శివునికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, మాజీ సర్పంచ్ అరుణ , సాయి మల్లయ్య, యాదగిరి స్వామి, నాయకులు వీరన్న, మల్లేశం, బంద్రు సత్తయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

గుండం శివాలయ అభివృద్ధికి తనవంతు కృషి : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

దట్టమైన అటవీ ప్రాంతంలో పాకాల చెరువు ఒడ్డున వెలసిన గుండం రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని గుండంపల్లి గ్రామ పంచాయతీ పరిధి గుడి తండాలో ఉన్న రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పాలాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. రాజరాజేశ్వర స్వామి కటాక్షంతో ఏజెన్సీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవున్ని వేడుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఆయన వెంట ఒడి సిఎంఎస్ చైర్మన్ రాములు నాయక్,గుండంపల్లి సర్పంచ్ గట్టి నరసయ్య బాబు, ఆలయ చైర్మన్ గుల్లపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగయ్య, ఆలయ కమిటీ సభ్యులు, ఖానాపూర్ ఎంపీపీ, జడ్పీటీసీ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: శనివారం మండల గ్రామాల్లోని శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. మండలంలోని పార్వతీ రామలింగేశ్వర స్వామి వారికి అర్చకులు వెనుకదదాసుల నవీన్ శర్మ, పెద్దన్నల ఆధ్వర్యంలో అలంకరణలు, అభిషేకాలు, పూజలు కొనసాగాయి. భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు. పలు ఆలయాల్లో స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం కనులపండువగా సాగింది. రాత్రంతా భక్తిశ్రద్ధలతో శివజాగరణ చేశారు. మండల ప్రముఖులు మొక్కులు చెల్లించుకున్నారు.

ఆదిదేవా.. నమో: నమామి






నవతెలంగాణ-వరంగల్ డెస్క్

ఆది దేవా.. నమో:నమామి.. హరహర మహదేవ.. శంభోశంకరా... అంటూ భక్తుల శివనామస్మరణలతో ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలోని శైవక్షేత్రాలు, శివాలయాలు మార్మోగాయి. ఎటుచూసినా ఆలయకారుడి ధ్యాసే.. ఎక్కడ విన్నా శివనామస్మరణే.. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం ఉమ్మడి జిల్లాలోని పట్టణ, నగరాలు, పల్లె ప్రాంతాలు 'ఓం నమశివాయ' తారకమంత్రాన్ని జపించాయి. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాలు ప్రతిధ్వనిస్తుండగాపరమేశ్వరుని కళ్యాణవేడుకలు రమణీయంగా జరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్మాత్మిక సందడి నెలకొంది. ఆయా ప్రాంతాల్లోని ప్రముఖ శైవ క్షేత్రాల వద్ద పార్వతీ వల్లభుడి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. లింగోద్భవాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు వంటి విశిష్ట పూజలను పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శైవ క్షేత్రాల వద్ద ఎటు చూసినా శివనామస్మరణతో భక్తుల సందడి కనిపించింది. ఆయా శైవ క్షేత్రాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,భజనకీర్తనలు, నృత్యరూపకాలు అలరించాయి.

పోటెత్తిన భక్తజనం ...

మహాశివరాత్రి సందర్భంగా వరంగల్ నగరంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా ప్రాంతాల్లోని ప్రముఖ శైవక్షేత్రాల్లో భక్తులు పోటెత్తారు. హరహర మహాదేవ.. శంభో శంకర.. అంటూ పరమశివుని నామస్మరణతో మారుమోగాయి. పట్టణ,నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరంగల్, హన్మకొండ నగరంలోని చారిత్రక వేయిస్తంభాల దేవాలయం, శ్రీస్వయంభూశంభులింగేశ్వరాలయం, శ్రీభోగేశ్వరాలయం, శ్రీభద్రకాళీ

శివ నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

ఉమ్మడి జిల్లాలో వైభవంగా శివరాత్రి వేడుకలు

విద్యుద్దీప కాంతుల్లో శైవక్షేత్రాలు

శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం

అర్థరాత్రి లింగోద్భవ అభిషేకాలు, పూజలు

ఉమ్మడి జిల్లాలో ఆధ్యాత్మిక శోభ

ఆలయాల్లో జిల్లా జడ్జి, మంత్రి, ప్రముఖుల పూజలు

పోలీసుల భారీ బందోబస్తు, ఏర్పాట్లు

క్షేత్రంలోనిశ్రీభద్రేశ్వరస్వామి, శ్రీసిద్ధేశ్వరాలయం, మెట్టుగుట్టలోని శ్రీరామలింగేశ్వరాలయంతో పాటు ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి, పాలంపేట సమీపంలోని చారిత్రక రామప్ప దేవాలయం, పాలకుర్తిలోని శ్రీసోమేశ్వరస్వామి, కాళేశ్వరంలోని శ్రీముక్తీశ్వరస్వామి, బచ్చన్నపేటలోని కొడవటూరు సిద్దులగుట్టలోని శ్రీసిద్దేశ్వరస్వామి, కురవిలోని శ్రీవీరభద్రేశ్వరస్వామి, తదితర ప్రముఖ శైవ క్షేత్రాలతో పాటు శివాలయాలన్నీ హరోం హరా.. అంటూ మార్మోగాయి.

భోళాశంకరుడిని దర్శించి తరించిన భక్తజనం..

మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో భోళాశంకరుడిని భక్తులు దర్శించుకుని తరించిపోయారు. ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో క్యూలైన్లలో భక్తులు కొన్ని గంటల పాటు వేచిఉండి స్వామి వారిని దర్శించి..కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. శివస్వాములు, భక్తజనులు ఓం నమశివాయ అంటూ గొంతెత్తి మనసారా ఆ పరమశివుడిని ఆరాధించారు. శివరాత్రివేళ స్వామి వారికి రుద్రాభిషేకాలు, అర్చనలు, శివపార్వతుల కళ్యాణ వేడుకలు, ప్రత్యేక మహాహారతి, పుష్పార్చనలు, లింగోద్భవ పూజలు, బిల్వపత్రాల సమర్పణ, వంటి విశిష్ఠ పూజా కార్యక్రమాలను వేద పండితులు వేడుకగా, శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విశేష సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని భక్తి పారవశ్యంతో పులకించి పోయారు. ఆయా ఆలయాల్లో కొలువైన శివలింగాలకు భక్తులు క్షీరాభిషేకం చేసిమంగళహారతులుఇచ్చారు. ఆయురారోగ్యం ప్రసాదించాలని.. పిల్లాపాపలతో సంతోషంగా ఉండేలా మముచల్లంగ చూడాలని అర్థనారీశ్వరుడిని వేడుకున్నారు. ఆ మహాదేవుడిని దర్శించుకుని పునీతులయ్యారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు..

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని వరంగల్ లోని శ్రీభద్రకాళీ ఆలయంలోని శ్రీభదక్రాళీ భద్రేశ్వరులను శనివారం జిల్లా న్యాయమూర్తి రాధాదేవి, రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ శంకర్‌నాయక్, తదితరులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అలాగే పర్వతగిరిలోని శివాలయం, పాలకుర్తిలోని శ్రీసోమేశ్వరస్వామిని పంచాయితీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు-ఉషారాణి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి, పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే ఆయా జిల్లాల్లోని శైవశేత్రాల్లో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, ఆరూరి రమేశ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వినయ్‌భాస్కర్, నన్నపునేని నరెందర్, తదితర ప్రముఖులు మహాశివరాత్రి ఉత్సవాల్లో పూజలు జరిపారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

కాగా, శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలను, శివాలయాలను విద్యుదీపకాంతులతో, చలువ పందిళ్లు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉమ్మడి జిల్లాలోని పలు శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులను నడిపింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఐనవోలు : శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం లో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తు లతో ఆలయం కిటకిటలాడింది. భక్తుల శివనామ స్మరణంతో ఆలయ ప్రాంగనం మార్మోగింది. అనంతరం రాత్రి 9 గంట లకు శ్రీభ్రమరాంబిక మల్లిఖా ర్జునస్వామి వారి కళ్యాణోత్స వము, లింగోద్భవకాలంలో అష్టోత్తర శతకలశములచే విశేష మహా అభిషేకము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దంపతులు, డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్ మధుమతి దంపతులు, మండల నాయకులు, ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

బీసీ కులాలు సంఘటితం కావాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ

నవతెలంగాణ-కాజీపేట

బీసీ కులాలు అన్ని సంఘటితం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ అన్నారు. శనివారం కొలనుపాకలో జరుగుతున్న మేరు సంఘం రాష్ట్ర మహాసభకు మేరు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు తాళ్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో తరిలి వెళుతున్న హన్మకొండ జిల్లా సంఘం సభ్యుల వాహనాలకు ఫా తిమనగర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి కష్ణ జెండా ఊపి ప్రా రంభించారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 60శాతం ఉన్న బీసీలను అన్ని పార్టీలు అణిచివేస్తూ కేవలం ఆరు ఏడు శాతంఉన్నఅగ్రవర్ణాలకే పెద్దపీట వేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 136 బీసీ కులాలు సంఘటితమై రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం వచ్చే విధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, మేరు సంఘం రాష్ట్ర, జిల్లానాయకులు తాళ్ల దయానంద్, రాపర్తి సుధాకర్, గట్ల రమేష్, గట్ల నాగేశ్వ రరావు, గూడూరు బాలాజీ, కర్నె రవీందర్, సుధాకర్, తాళ్ల శ్రీనివాస్, గట్ల వేణు మాధవ్, బొమ్మ దేని రామ్మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చింతగట్టులో రోడ్డు వేయాలని సీపీఎం నాయకుడి ధర్నా

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని చింతగట్టు రైస్‌మిల్లు నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు రోడ్డు వేయాలని కోరుతూ సీపీఎం నాయకుడు పుల్లా అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లఅశోక్ మాట్లాడుతూ ఎంతో కాలంగా చింతగట్టు రైసు మిల్లు నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు రోడ్డు వేయడంలేదని వారు ఆవేధనవ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై కంకరపోసి సంవత్సరం గడిచిన రోడ్డు పోయడం లేదని మండిపడ్డారు. ఈ రోడ్డుమీద పోతున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ద్విచక్రవాహనాలు, సైకిళ్లమీద పోతున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేధనవ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, గ్రామ ప్రజలు నద్దునూరి లలిత, దామెర రవీందర్, రాజ్యలక్ష్మి, సాగర్, యాదగిరి,ఐలయ్య,యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాపూర్ మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని సిద్ధాపూర్ మల్లికార్జున స్వామిని వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి యేట శివరాత్రి రోజున నిర్వహించే మల్లన్న జాతర ఉత్సవాల కోసం వివిద ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన సిద్ధాపూర్ మల్లన్న స్వామిని దర్శించుకుంటారు. జాతర వేళలో మల్లన్నను దర్శించుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు ఎంపీపీ కేతపాక సునితరాజులకు దేవస్థానం చైర్మెన్ రాజు, సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ జనగాం కిరణ్, మాజీ సర్పంచ్ గడ్డం ఈశ్వర శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి చేసే అవకాశం రావడం అదృష్టం

శ్రీ కాళేశ్వర ఆలయంలో రూ.25కోట్లతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-మహాదేవపూర్



దక్షిణకాశీగాపేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ అభివృద్ధి చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకపూజ అనంతరం పుట్టమధు, జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దష్టిసారించారన్నారు. శ్రీ కాళేశ్వర ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.25కోట్లు కేటాయించారని ఆ నిధులతో అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆశీస్సులు మంథని ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులులింగంపల్లి శ్రీనివాసరావునూతన దేవస్థానం చైర్మన్ ఎంపీపీ రాణి బాయ్ నూతన దేవస్థానం డైరెక్టర్లుటిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పుట్ట

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీవాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు గుడాల కృష్ణమూర్తి నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని పుట్ట మధు, జక్కు రాకేష్‌లు శనివారం ప్రారంభించారు.

చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన చల్లా దంపతులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాళేశ్వర ముక్తే శ్వర స్వామి వారి సన్నిధిలో దర్శనానికి వచ్చే భక్తులు క్యూలైన్ల వేచి ఉన్న సమయంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండదు అనే ఉద్దేశంతో మహాదేవ పూర్ పిఎసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి తన సతీమణి మహాదేవపూర్ ఎంపీటీసీ-3 చల్ల రమాదేవి గారితో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి , మహదేవ పూర్ టౌన్ యూ త్ ప్రెసిడెంట్ రె వెళ్ళీ రాజశేఖర్ పాల్గొన్నారు.